నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
1
నల్లగొండ
మంగళవారం ఏప్రిల్ 30 , 2024 www.navatelangana.com

ఇంటర్ ఫలితాల్లో కృష్ణవేణి ప్రభంజనం

నవతెలంగాణ - చండూరు

తెలంగాణ ప్రభుత్వం ప్రకటించిన ఇంటర్ 2023-2024 ఫలితాలలో స్థానిక కృష్ణవేణి పాఠశాలకు చెందిన ఎన్ .గంగోత్రి బైపీసీ విభాగంలో 440 మార్కులకు గాను 438 మార్కులు సాధించి రాష్ట్రస్థాయిలో మొదటి స్థానంలో నిలిచింది. ఎంపీసీ విభాగంలో మహమ్మద్ మోహిత్ పాషా, ఎం. దీక్షిత విద్యార్థులకు 470 మార్కులకు గాను 466 సాధించి రాష్ట్రస్థాయిలో మూడో స్థానంలో నిలిచారు. విద్యార్థులను పాఠశాల వ్యవహర్త జి.చంద్రశేఖర్ విద్యార్థులను ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ ఎస్కే. మహబూబ్ అలీ వైస్ ప్రిన్సిపల్ జి.మిల్కీ రాజు ఇంచార్జెస్ జి.స్వప్న సిహెచ్. సరిత, ఉపాధ్యాయులు వి. శేఖర్, ఎస్ డి. తాజుద్దీన్, జి. భీష్మాచారి పాల్గొన్నారు.



కాంగ్రెస్‌లో చేరిన యువకులు

నవతెలంగాణ-కొండమల్లేపల్లి

మండల పరిధిలోని చింతకుంట్ల గ్రామానికి చెందిన 30 మంది యువకులు బీఆర్ఎస్, బీజేపీ పార్టీలను వీడి సోమవారం పీఏసీఎస్ చైర్మన్ దూదిపాల వేణుధ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్‌లో చేరారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారందరికీ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రేపు జరగబోయే ఎన్నికల్లో నల్గొండ జిల్లా ఎంపీ అభ్యర్థి కుందూరు రఘువీరారెడ్డిని అత్యధిక ఓట్ల మెజార్టీతో గెలిపించాలన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పంది రుద్రమ్మ, శ్రీను గ్రామ యువకులు తదితరులు పాల్గొన్నారు.



చరిత్రను తిరిగే రాసేలా మెజార్టీతో గెలిపించాలి

- బీఆర్ఎస్, బీజేపీ పార్టీలకు డిపాజిట్లు రాకుండా చేయాలి : జానారెడ్డి
- కేంద్రంలో బీజేపీని గద్దె దించడమే లక్ష్యం :జూలకంటి రంగారెడ్డి





నవతెలంగాణ- మిర్యాలగూడ

పార్లమెంట్ ఎన్నికల్లో చరిత్రను తిరగ రాసేలా రఘువీర్ రెడ్డిని మెజార్టీతో గెలిపించాలని మాజీ సీఎల్పీ నేత కుందూరు జానారెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం మిర్యాలగూడ పట్టణంలోని ఎస్వీ కన్వెన్షన్‌లో సీపీఐ(ఎం) నల్గొండ పార్లమెంట్ స్థాయి ముఖ్య కార్యకర్తల విస్తృత సమావేశం నిర్వహించారు. ఆ సమావేశానికి ఆయనతోపాటు కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి కుందూరు రఘువీర్ రెడ్డి, ఎమ్మెల్యేలు బత్తుల లక్ష్మారెడ్డి, కుందూరు జయవీర్‌రెడ్డి, డీసీసీ అధ్యక్షులు శంకర్ నాయక్ లు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కామ్రేడ్లతో దోస్తీ చాలా కీలకంగా మారిందని నల్గొండ జిల్లాలో పార్లమెంట్ ఎన్నికల్లో అత్యధిక మెజార్టీ సాధించి జిల్లా చరిత్ర పుటల్లో నిలపాలన్నారు. నాటి నుంచి నేటి వరకు నాతో ఉభయ కమ్యూనిస్టు పార్టీలతో అనుబంధం ఉందని, నేడు రఘువీర్ రెడ్డి పోటీ చేయడం వల్ల మళ్లీ కామ్రేడ్లో జత కలిసి రావాల్సి వచ్చిందన్నారు. కాంగ్రెస్ కమ్యూనిస్టు పార్టీల కలయిక ప్రజాస్వామ్య వాదులు హర్షిస్తున్నారని అన్ని వర్గాల ప్రజలు ఆదరిస్తున్నారని చెప్పారు.ఎన్నికల్లో బీఆర్ఎస్, బీజేపీ పార్టీలకు డిపాజిట్లుదక్కకుండా చేయాలన్నారు. కమ్యూనిస్టులతో తనకు అనుబంధం, ఆత్మీయత మరువలేనిదని, ఇండియా కూటమిలో భాగంగా రఘువీర్‌రెడ్డి పోటీ చేయడం హర్షణీయమన్నారు. నల్లగొండ పార్లమెంట్ స్థానంలో ఒకప్పుడు కమ్యూనిస్టు పార్టీయోధులు రావినారాయణరెడ్డి మెజారిటీ దేశ చరిత్రలో నిలిచిపోయిందని, మే 13న జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో చరిత్ర పునరావృతమయ్యేందుకు కామ్రేడ్లు తమతో కలిసి కదం తొక్కాలన్నారు. జిల్లాలో ప్రజా సమస్యల పట్ల అవగాహన ఉందన్నారు. ఆ సమస్యల పరిష్కారం కోసం కమ్యూనిస్టులు పోటీచేసిన ప్రతీసారి తాను కూడా కమ్యూనిస్టులకు సహకరించి 981లో ఉభయ కమ్యూనిస్టు పార్టీలు 20సీట్లు కైవసంచేసుకోవడం జరిగిందన్నారు.

సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డిమాట్లాడుతూ మతోన్మాద బీజేపీని ఓడించేందుకు దేశ వ్యాప్తంగా లౌకిక శక్తులు ఏకమై పోరాటాలు చేస్తున్నామని, అందులో భాగంగానే తెలంగాణాలో 16 స్థానాల్లో కాంగ్రెస్‌కు బేషరతుగా మద్దతు ఇస్తున్నామన్నారు. కేంద్రంలో బీజేపీని గద్దె దించడమే లక్ష్యంగా కమ్యూనిస్టు పార్టీలు పనిచేస్తున్నాయన్నారు. దేశ సంపాదన కులగొట్టి బడా బాబులకు అప్పజెప్పి మత విద్వేషాలు సృష్టించి రాజకీయంగా లబ్ధి పొందాలని మోడీ ప్రభుత్వం ప్రయత్నిస్తుందని విమర్శించారు. పదేళ్ల కాలంలో దేశం అప్పుల పాలయ్యిందన్నారు. దేశవ్యాప్తంగా మోడీకి వ్యతిరేక పవనాలు వీస్తున్నాయని, ఓటమి భయం పట్టుకుందని అందుకే మత విద్వేషాలు సృష్టించేలా ప్రచారం చేస్తున్నారన్నారు. దేశానికి పట్టిన మోడీ గ్రహణాన్ని వదిలించాలని పిలుపునిచ్చారు.

ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మల్లు లక్ష్మీ మాట్లాడుతూ ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం అన్ని వర్గాల ప్రజలు ఇండియా కూటమి అభ్యర్థులను గెలిపించాలని కోరారు. మహిళలకు రక్షణ ఉండాలంటే లౌకిక శక్తులను పార్లమెంటుకు పంపించాలన్నారు. మోడీ అవలంబిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను ఇంటింటికి తిరిగి వివరించి ప్రజల్లో చైతన్య తీసుకురావాలని కోరారు. ఎంపీ అభ్యర్థి రఘువీర్‌రెడ్డికి అత్యధిక మెజారిటీ సాధించేందుకు కమ్యూనిస్టులు కృషి చేయాలన్నారు.

ఎంపీ అభ్యర్థి రఘువీర్‌రెడ్డిమాట్లాడుతూ నల్లగొండ జిల్లాలో ప్రధానంగా ఎస్ఎల్‌బీసీ, లిఫ్ట్‌ఇరిగేషన్లను పూర్తి చేసి సాగు నీటితోపాటు తాగునీరు అందించేందుకు కృషి చేస్తానన్నారు.ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శులు ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి, మల్లు నాగార్జున్ రెడ్డి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు తుమ్మల వీరారెడ్డి, డబ్బీకార్ మల్లేష్, పాలడుగు నాగార్జున పాలడుగు ప్రభావతి, సయ్యద్ హాషం, కూన్‌రెడ్డి నాగిరెడ్డి, పారుపల్లి శేఖర్ రావు, నేమ్మది వెంకటేశ్వర్లు, పోలిశెట్టి యాదగిరి, నగరపు పాండు, మధురమెట్ల వెంకటేశ్వరరావు మట్టపల్లి సైదులు, తోట గోపి, చెరుకు ఏకలక్ష్మీ, వీరేపల్లి వెంకటేశ్వర్లు ,తదితరులు పాల్గొన్నారు.

నల్లగొండ బరిలో 22 మంది అభ్యర్థులు

- ఉపసంహరించుకున్న 9 మంది అభ్యర్థులు
- జిల్లాలో 17, 25,465 మంది ఓటర్లు
- మే 3 నుండి హెూమ్ ఓటింగ్ విధానాన్ని అమలు
- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ దాసరి హరిచందన



నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

నామినేషన్ల ఉపసంహరణ అనంతరం నల్గొండ లోకసభ స్థానానికి 22 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నట్లు నల్గొండ పార్లమెంటు నియోజకవర్గం రిటర్నింగ్ అధికారి దాసరి హరిచందన తెలిపారు. సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని రిటర్నింగ్ అధికారి చాంబర్లో జిల్లా ఎన్నికల సాధారణ పరిశీలకులు మాణిక్ రావు సూర్యవంశీ, జిల్లా ఎస్పీ తో కలిసి ఏర్పాటుచేసిన మీడియా ప్రతినిధులతో ఆమె మాట్లాడుతూ నల్గొండ లోక సభ స్థానానికి మొత్తం 31 మంది అభ్యర్థుల నామినేషన్లు చెల్లుబాటు కాగా, ఉపసంహరణ గడువైన సోమవారం 9 మంది అభ్యర్థులు వారి నామినేషన్లను ఉపసంహరించుకున్నారని, దీంతో 22 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నట్లు తెలిపారు. పోటీలో ఉన్న అభ్యర్థులందరికీ ఎన్నికల నిబంధనల ప్రకారం గుర్తులు సైతం కేటాయించినట్లు తెలిపారు. నల్గొండ లోకసభ నియోజకవర్గం పరిధిలో మొత్తం 17 లక్షల 25,465 మంది ఓటర్లు ఉండగా, అందులో ఎనిమిది లక్షల 80,453 మంది మహిళా ఓటర్లు, 8 లక్షల44,843 మంది పురుష ఓటర్లు ఉన్నారని ,7739 మంది సర్వీస్ ఓటర్లు, మొదటిసారి ఓటు హక్కు వచ్చినవారు 61143 మంది, 85 సంవత్సరాలు పైబడిన సీనియర్ సిటిజన్ ఓటర్లు 9592 మంది, దివ్యంగ ఓటర్లు 33,890 మంది నమోదయ్యారని ఆమె వెల్లడించారు. ఓటర్లలో ప్రత్యేకించి నూతనంగా ఓటు హక్కు నమోదు చేసుకున్న వారిని చేతన్యం చేసేందుకుగాను జిల్లా వ్యాప్తంగా 5 కే రన్లు, 2 కే రన్లతో పాటు, ఈవీఎం ల పై ఓటరు అవగాహన కై కటౌట్లు, హెూర్డింగ్‌లు ఏర్పాటు చేయడం జరిగిందని, మొదటిసారి ఓటు హక్కు పొందిన వారందరూ స్వచ్ఛందంగా పోలింగ్ కేంద్రాలకు వచ్చి వారి ఓటును సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. 85 ఏండ్లు పైబడిన వారికి, అలాగే దివ్యంగ ఓటర్లకు మే 3 వ తేదీ నుండి హోం ఓటింగ్ విధానాన్ని అమలు చేస్తున్నామని, ఇందుకుగాను ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయడంతో పాటు, ఒక్కో బృందానికి సూక్ష్మ పరిశీలకులను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు . ఎన్నికల ప్రవర్తన నియమావళి సక్రమ అమలుకుకలెక్టర్ కార్యాలయంలో 5 కంట్రోల్ రూమ్ లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అనుమతులకు కలెక్టర్ కార్యాలయంలో సువిధ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరిగిందని, 24 గంటలు పనిచేసే విధంగా ఇక్కడ అనుమతులు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఆన్‌లైన్‌లోనే కాకుండా ఆఫ్ లైన్ ద్వారా సైతం అనుమతులు తీసుకోవచ్చని, పార్లమెంటు నియోజకవర్గం మొత్తానికి రిటర్నింగ్ అధికారి ద్వారా, సంబంధిత అసెంబ్లీ నియోజకవర్గం వరకైతే ఆయా ఏఆర్ఓ ల ద్వారా అనుమతులు తీసుకోవాలని చెప్పారు. ఎన్నికలకు సంబంధించి ఫిర్యాదులు, సమాచారంకోసం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని 1950 హెల్ప్ లైన్ సైతం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ నెల 25 వ తేదీ నుండి ఓటర్ చీటీలను సైతం పంపిణీ చేపట్టామన్నారు. జిల్లాలోని ఓటర్లందరూ పెద్ద ఎత్తున మే 13 వ తేదీ నిర్వహించే లోకసభ ఎన్నికల పోలింగ్ లో పాల్గొని ఓటు హక్కును వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. ఉల్లంఘనకు సంబంధించి వీరి అధికారిక ఫోన్ నెంబర్ 7337046757కు ఫోన్ చేసి తెలియజేయవచ్చని తెలిపారు.

ఎస్పీ చందన దీప్తి మాట్లాడుతూ లోక సభ ఎన్నికల ప్రవర్తనా నియమాలు అమలలో భాగంగా ఇదివరకే నగదు, మద్యం ,ఇతర విలువైన ఆభరణాలు సీజ్ చేయడం జరిగిందని తెలిపారు. ఎన్నికలకు కేవలం రెండు వారాలు మాత్రమే మిగిలి ఉన్నందున మరింత జాగ్రత్తగా అప్రమత్తంగా ఉండాలని ఆమె కోరారు. 50 వేలకు మించి నగదు తో వెళ్లేవారు సరైన విధంగా ఆధారాలతో సహా వెళ్లినట్లయితే ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఉంటుందని, అక్రమంగా తీసుకువెళ్లే నగదు, బంగారు, మద్యం తదితర వాటిని విడుదల చేసే విషయంలో తక్షణమే స్పందిస్తున్నట్లు ఆమె వెల్లడించారు. ఈ మీడియా ప్రతినిధుల సమావేశానికి రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, నల్గొండ లోకసభ ఎన్నికల డిప్యూటీ రిటర్నింగ్ అధికారి, స్పెషల్ కలెక్టర్ నటరాజ్ తదితరులు హాజరయ్యారు.

కాంగ్రెస్‌లో చేరిన అమిత్

నవతెలంగాణ-నల్లగొండటౌన్

శాసనమండలి చైర్మెన్ గుత్తా సుఖేందర్ రెడ్డి ,తనయుడు గుత్తా అమిత్ రెడ్డి సోమవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు.ఏఐసీసీ ఇన్‌చార్జి ప్రధాన కార్యదర్శి దీపాదాస్ మున్షీ సమక్షంలో అమిత్ హస్తం కండువా కప్పుకున్నారు. గత కొంతకాలంగా అమిత్ పార్టీ మారతారనే ప్రచారం జోరందుకున్న విషయం తెలిసిందే. ఎట్టకేలకు ఆయన ఇవాళ కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు.అయితే గుత్తా సుఖేందర్ రెడ్డి కూడా పార్టీ మారతారని గత కొంతకాలంగా వార్తలు వస్తున్న విషయం తెలిసిందే. ఆయన మాత్రం అలాంటిదేం లేదని కొట్టిపారేస్తూ వస్తున్నారు. కానీ తాజాగా ఆయన కుమారుడు బీఆర్ఎస్‌ను వీడటంతో గుత్తా సుఖేందర్ కూడా కారు దిగడం ఖాయమనే మాట వినిపిస్తోంది. అంటే ఆయన కూడా కాంగ్రెస్ పార్టీలో చేరతారని ఊహాగానాలు వినిపిస్తున్నాయి.ఈ కార్యక్రమంలో మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, ఏఐసీసీ కార్యదర్శి రోహిత్ చౌదరీ, డీసీసీ అధ్యక్షుడు రోహిన్ రెడ్డి పాల్గొన్నారు.

కాంగ్రెస్ ఇంటింటి ప్రచారం

నవతెలంగాణ-చిట్యాలటౌన్

భువనగిరి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి గెలుపు కోసం మండలంలోని పెద్ద కాపర్తి ,ఊరుమడ్ల ,గ్రామాలలో సోమవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. గ్రామదేవతలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కాటం వెంకటేశం ,పెద్దకాపర్తి గ్రామ శాఖ అధ్యక్షుడు నీలకంఠం లింగస్వామి, చెరుకు సైదులు, జనార్ధన్, గుత్తా రవీందర్ రెడ్డి, ఎదుళ్ల అజిత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నార్కట్ పల్లి బస్ డిపోకు త్వరలోనే బస్సుల కేటాయింపు

- ఆర్టీసీ ఆర్ఎం శ్రీదేవి

నవతెలంగాణ- నార్కట్‌పల్లి



ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు అందించేందుకు గాను నార్కట్‌పల్లి బస్‌డిపోకు త్వరలోనే అదనంగా బస్సుల కేటాయింపు చేయనున్నట్లు ఆర్టీసీ ఆర్ఎం శ్రీదేవి పేర్కొన్నారు. సోమవారం మండల కేంద్రంలోని ఆర్టీసీ బస్ డిపోను ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు . ఈ సందర్భంగా ఆమె స్థానిక విలేకరులతో మాట్లాడుతూ.. డిపోను పునరుద్ధరించేందుకు ఎన్నికల కోడ్ ముగిసిన అనంతరం బస్సుల కేటాయింపు చేసేందుకు కసరత్తులు మొదలుపెట్టినట్లు చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న మహాలక్ష్మి పథకం ద్వారా ఆర్టీసీకి ప్రయాణికుల సంఖ్య విపరీతంగా పెరిగిందని ఈ ప్రాంత ప్రయాణికులకు అనుగుణంగా డిపోలో బస్సుల సంఖ్య పెంచాలని ఉన్నత అధికారులు నిర్ణయించినట్లు చెప్పారు. ప్రయాణికులు ప్రస్తుత వేసవికాలంను దృష్టిలో ఉంచుకొని ఎండతాపానికి గురికాకుండా జాతీయ రహదారి వెంబడి ఉన్న ప్రయాణ ప్రాంగణాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. డిపో పరిధిలో ఉన్న నాలుగు బస్టాండ్లలో ప్రయాణికుల సౌకర్యార్థం చలివేంద్రాలతోపాటు సౌకర్యాలను మెరుగుపరుస్తూ అదనంగా కుర్చీలు, ఫ్యాన్ లు ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. మహాలక్ష్మి పథకం ద్వారా బస్సుల్లో ప్రయాణికుల సంఖ్య పెరిగినప్పటికీ డ్రైవర్లు కండక్టర్లు ప్రయాణికులకు వారి గమ్యాన్ని చేర్చడం మే లక్ష్యంగా విధులు నిర్వహిస్తున్నారని చెప్పారు. ఆర్టీసీ సేవలను వినియోగించుకుంటూ ప్రయాణికు లు సహకరించ లని ఎక్కడబడితే అక్కడ ఎక్కడం, దిగడం చేయకుండా బస్టాప్ ల వద్ద బస్సులు ఎక్కడం దిగడం చేయాలని కోరారు. నార్కట్ పల్లి బైపాస్ నుండి బస్సులు వెళ్ళిపోతున్నాయని ప్రయాణికులు ఇబ్బంది పడుతున్నారని విలేకరులు ఆమె దృష్టికి తీసుకెళ్లగా ప్రతి ఎక్స్‌ప్రెస్ నార్కట్ పల్లి బస్టాండ్ కు వచ్చే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. ఆమె వెంట ఆర్టీసీ సిబ్బంది వెంకటమ్మ, శ్రీను, ఉన్నారు.

అక్రమంగా చెర్వు మట్టి తరలింపు

- విచారణ చేపట్టిన అధికారులు

నవ తెలంగాణ- త్రిపురారం

మండలంలోని బాబుసాయి పేట గ్రామం పరిధిలో కాశరాజు కుంట నుండి కొందరు దళారులు ఎలాంటి అనుమతులు లేకుండా చెరువు మట్టిని తరలిస్తున్నారు. జేసీబీల తో ట్రాక్టర్ల తో మట్టిని ట్రిప్పు కు 300 చొప్పున వసూలు చేసి పొలాల్లోకి బయటి వ్యాపారులకు మట్టిని అమ్ముకుంటున్నారు. మట్టి తరలింపు విషయం తెలుసుకున్న ఎన్నెస్పీ, మైనింగ్ అధికారులు సోమవారం కుంటను పరిశీలించారు. ఈ విషయం పై ఎన్నెస్పీ డీ ఈ కేశవ్ త్రిపురారం పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. మట్టిని అక్రమంగా తరలిస్తున్న జేసీబీ , ట్రాక్టర్ల యాజమానుల పై ఫిర్యాదు చేసినట్లు తెలిసింది.



నల్లకోటు వెనకున్న కష్టాలు నాకు తెలుసు

- ఎంపీగా గెలిస్తే నా తొలి ఎంపీ ల్యాండ్స్ నిధులు న్యాయవాదుల అభివృద్ధికే కేటాయిస్తా
- బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి కంచర్ల కృష్ణారెడ్డి

నవతెలంగాణ-నల్లగొండటౌన్



నల్లకోటు వెనక ఉన్న కష్టాలు నాకు తెలుసని నల్లగొండ పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి కంచర్ల కృష్ణారెడ్డి అన్నారు.ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం నల్లగొండ జిల్లా కోర్టు బార్ అసోసియేషన్ సమావేశంలో మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డితో కలిసి ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా కృష్ణారెడ్డి మాట్లాడుతూ ఎంపీగా గెలిస్తే నా తొలి ఎంపీ ల్యాండ్స్ నుంచి నిధులు న్యాయవాదుల అభివృద్ధికే కేటాయిస్తానని అన్నారు. ప్రజలను చైతన్యవంతం చేయడంలో అడ్వకేట్ల పాత్ర చాలా కీలకమైనదనీ, అటువంటివారు నాకు మద్దతుగా నిలవడం చాలా సంతోషదాయకమని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షుడు సిరిగిరి వెంకటరెడ్డి, జనరల్ సెక్రెటరీ గిరి లింగయ్య గౌడ్, సీనియర్ న్యాయవాదులు మునగాల నారాయణ, నేతి రఘుపతి, లొడంగి గోవర్ధన్, కె.జవహర్ లాల్, జి.జవహర్ లాల్, జి.వెంకటేశ్వర్లు, మామిడి బాలయ్య, మామిడి ప్రమీల, తిమ్మ ఆదిరెడ్డి పాల్గొన్నారు.

గ్రంథాలయ ఉచిత వేసవి శిక్షణా శిబిరం

నవతెలంగాణ-చిట్యాలటౌన్

మండలంలోని గుండ్రాంపల్లి గ్రామంలోని గుండ్రాంపల్లి గ్రంథాలయంలో నిర్వహిస్తున్న ఉచిత వేసవి శిక్షణ శిబిరం నాలుగవ రోజున తెలంగాణ పాఠ్యపుస్తక ప్రముఖ చిత్రకారుడు కూరేళ్ళ శ్రీనివాస్ ఆధ్వర్యంలో చిన్నారులకు చిత్రలేఖనంలో మెళుకువలు, చిత్రాలు, లైనింగ్ తీసుకునే విధానం, రంగులు వేసే విధానం నేర్పించారు. విద్యార్థులకు చిత్రలేఖనంకు సంబంధించినసామగ్రి అందచేశారు. అనంతరం కూరేళ్ళ శ్రీనివాస్, రవి లకు శాలువాలు, పుస్తకంతో ఆత్మీయ సత్కారం చేశారు. ఈ కార్యక్రమం లో కథ రచయిత కె .రవి, గ్రంథాలయ అధ్యక్షులు అనుముల శ్రీనివాస్, కమిటీ సభ్యులు ఎల్లంకి లక్ష్మణాచారి,గరిశే అంజయ్య, గ్రంధ పాఠకులు గోపాగొని శ్రీనివాస్, గ్రామస్తులు గరిశే చిట్టి బాబు, శేష గిరి, బూరుగు గోపి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



లక్షా 20వేల నగదు పట్టివేత

నవతెలంగాణ -కొండమల్లేపల్లి

ఎన్నికల కోడ్ సందర్భంగా సోమవారంపట్టణంలో స్థానిక పోలీస్ స్టేషన్ హైదరాబాద్ మెయిన్ రోడ్డు నందు ఎస్సై రామ్మూర్తి ఆధ్వర్యంలో పోలీసులు రహదారిపై వచ్చి పోయి వాహనాలను తనిఖీలు చేపట్టారు. కొండమల్లేపల్లి గ్రామానికి చెందిన నాగరాజు ఎలాంటి ఆధారాలు లేకుండా 1,20,000 రూపాయల నగదును వెంట తీసుకువళుతుండంతో పోలీసులు పట్టుకొని సీజ్ చేశారు. ఈ సందర్భంగా ఎస్సై రామ్మూర్తి మాట్లాడుతూ రాష్ట్రంలో ఎన్నికల కోడ్ నిబంధనలో ఉన్నందున వ్యాపారస్తులు గాని, ప్రజలు గాని ఎవరైనా 50 వేల రూపాయల నగదు కంటే ఎక్కువ నగదును వెంట తీసుకు వెళ్ళరాదని అన్నారు. ఈ తనిఖీలలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

వడదెబ్బతో బాలుడు మృతి

నవ తెలంగాణ-పెద్ద అడిశర్లపల్లి



అనారోగ్యానికి గురైన బాలుడు వేసవి తాపానికి తాళలేక మృతి చెందిన సంఘటన ఆదివారం మండలంలోని ఆజ్మాపురం గ్రామంలో జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని ఆజ్మాపురం గ్రామానికి చెందిన రాజశేఖర్ భార్గవి దంపతుల కుమారుడు కౌశిక్(12)గత కొంత కాలంగా అనారోగ్య సమస్యతో బాధ పడుతున్నాడు.ఇటీవల ఎండలు అధికంగా ఉండడంతో ఎండ తీవ్రత తాలలేక చనిపోయాడని తెలిపారు.తల్లిదండ్రుల రోదనలు చూసి స్థానికులు శోకసంద్రంలో మునిగి పోయారు.

సమూహ సదస్సుపై ఏబీవీపీ దాడి పట్ల డీటీఎఫ్ ఖండన

నవతెలంగాణ -నల్లగొండ టౌన్

కేయూ సెనెట్ హాలు లో సెక్యులర్ రైటర్స్ ఫోరమ్ (సమూహ) ధ్వర్యంలో 'లౌకిక విలువలు సాహిత్యం' అనే అంశంపై సదస్సు నిర్వహిస్తుండగా ఏబీవీపీ కార్యకర్తలు సదస్సు నిర్వహించకుండా బ్యానర్లు చింపి మేధావులపై, రచయిత్రులపై, సాహితీ కారులపై భౌతిక దాడులకు దిగడం పట్ల డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ (డిటిఎఫ్) నల్లగొండ జిల్లా శాఖ తీవ్రంగా ఖండిస్తుంద ని ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎం. సోమయ్య జిల్లా అధ్యక్ష, ప్రధాన కారదర్శులు ఎం. ఖరీద్ మియా. పి. వేడి వెంకులు, జిల్లా కార్యదర్శి పి. ఏడుకొండెలు సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. నాలుగు గోడ ల మధ్య జరుగుతున్న సదస్సు లోకి జొరబడి హింసాత్మకంగా దాఖలు చేయాలనే మతోన్మాద శక్తుల వైఖరి సరికాదని పేర్కొన్నారు. లౌకిక, ప్రజాస్వామిక వాదులందరూ ఈ దుర్మార్గ చర్యను ఖండించాలని పిలుపునిచ్చారు. దాడికి పాల్పడిన వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని కోరారు.

నాటి పోరాటాల ఫలితమే ఉపాధి హామీ చట్టం

- వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు నాగయ్య



నవతెలంగాణ-కట్టంగూర్

వ్యవసాయ కూలీలకు ఉపాధి హామీ కొరకు నాడు వామ పక్షాల ఆధ్వర్యంలో చేసిన అనేక పోరాటాల ఫలితంగానే ఉపాధి హామీ చట్టం అమలు అయ్యిందని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు జి .నాగయ్య అన్నారు. సోమవారం మండలంలోని ఐటిపాముల గ్రామంలో భువనగిరి పార్లమెంటు సిపిఎం అభ్యర్థి ఎండి జహంగీర్ ను గెలిపించాలని కోరుతూ ఉపాధి హామీ కూలీలను కలిసి ఆయన ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన కూలీలతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. చట్టంలోని వివరాలను కూలీలకు ఆయన వివరించారు. పేద ప్రజలకు ఎంతో ఉపయోగపడుతున్న ఈ ఉపాధి హామీ చట్టాన్ని నీరుగారిచేందుకు మోడీ ప్రభుత్వం కుట్రలు పన్నుతుందన్నారు. వామపక్ష పార్టీల అభ్యర్థులే నిజమైన ప్రజా సేవకులను ప్రజల కొరకు ఏ పోరాటాల కైనా సిద్ధంగా ఉంటారని అన్నారు. కార్మిక, కర్షక, కూలీలకు అనుకూలమైన చట్టాలు రూపొందాలంటే సిపిఎం అభ్యర్థిని గెలిపించాలని ఆయన కూలీలను కోరారు. ఆయన వెంట వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బొజ్జ చిన్న వెంకులు, మండల అధ్యక్షులు ఇటికాల సురేందర్ తదితరులు ఉన్నారు.

ప్రజల పక్షాన నిరంతరం పోరాడే సీపీఐ(ఎం) భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి ఎండి.జహంగీర్ గెలిపించాలని కోరుతూ సోమవారం మండలంలోని గార్లబావిగూడెం గ్రామంలో మండల కమిటీ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారంతో పాటు ఉపాధి హామీ కూలీలను కలిసి ఓటును అభ్యర్థించారు.ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు చిన్నపాక లక్ష్మీనారాయణ మాట్లాడుతూ గత 35 ఏళ్లుగా పేద ప్రజల కోసం అనేక పోరాటాలు ఉద్యమాలు నిర్వహించిన జహంగీర్‌ను గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి పెంజర్ల సైదులు, మండల కమిటీ సభ్యులు చిలుముల రామస్వామి, జాల రమేష్, గుడుగుంట్ల రామక్రిష్ణ, గర్ధ సతీష్, వంగూరి వెంకన్న, సాగర్ రెడ్డి, చంద్రశేఖర్, ఎల్లయ్య పాల్గొన్నారు.



మునుగోడు : ఎన్నికల సమయంలో అధికారంలోకి వచ్చేందుకు బూజో పార్టీలు ప్రజలకు డబ్బు , మద్యంతో ప్రలోభ పెట్టి అధికారంలోకి వచ్చిన తర్వాత ఇచ్చిన హామీలు అమలు చేయకుండా ప్రజల్ని మోసం చేస్తున్న పార్టీలకు బుద్ధి చెప్పి ప్రజల పక్షాన ప్రశ్నించే గొంతుగా ప్రజా సమస్యలపై పోరాడే భువనగిరి పార్లమెంట్ సీపీఐ(ఎం) అభ్యర్థి జహంగీర్ ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆ పార్టీజిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు బండ శ్రీశైలం కోరారు . సోమవారం మండల కేంద్రంలో జహంగీర్ ప్రచారంలో భాగంగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజల పక్షాన నిలబడి పోరాడే ఎర్రజెండ చరిత్రను పునరావృతం చేయడానికి కార్మికులు కర్షకులు నడుం బిగించి భువనగిరి పార్లమెంట్ ఎన్నికల్లో ఎర్రజెండా కు పూర్వ వైభవం తీసుకువచ్చే విధంగా కార్యకర్తలు గ్రామ గ్రామాన ఎర్రజెండా చేసిన పోరాటాలను ప్రజలకు వివరించాలని కార్యకర్తలకు సూచించారు . తెలంగాణ రైతంగ సాహిత పోరాటంలో కమ్యూనిస్టులు వీరవచిత పోరాటాలు చేశారని గుర్తు చేశారు.నిత్యం ప్రజా సమస్యల కోసం పోరాడే పార్టీ ఒక ఎర్రజెండానే అని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల సహాయ కార్యదర్శి వరికుప్పల ముత్యాలు, మండల కమిటీ సభ్యులు యాస రాణి శ్రీను, వేముల లింగస్వామి, మునుగోడు నియోజకవర్గం సోషల్ మీడియా కన్వీనర్ జేరిపోతుల ధనంజయ గౌడ్ ఉన్నారు.

నాంపల్లి: భువనగిరి పార్లమెంటు నియోజకవర్గం సీపీఐ(ఎం) అభ్యర్థి ఎండి జహంగీర్ గెలుపుని కాంక్షిస్తూ సోమవారం మండల కేంద్రంలో ఆ పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ మండల కార్యదర్శి నాంపల్లి చంద్రమౌళి మాట్లాడుతూ నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇస్తాము అని ఆశ కల్పించి పది సంవత్సరాలు మోసగించిన బిజెపిని చిత్తుచిత్తుగా ఓడించాలని



అధికారంలోకి రాకముందు సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని మభ్యపెట్టిన బిజెపిని ఓడించాలని నిరుద్యోగులు ఉపాధి లేక పని లేక తీవ్ర ఇబ్బందులకు గురవుతూ ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని ఆయన ఆవేదన తెలిపారు నిరుద్యోగ సమస్య రూపు మార్చాలంటే పోరాడే ఎర్రజెండా అభ్యర్థి జహంగీర్ సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుపై మీ ఓటు వేసి గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వెంకన్న, శంకర్ వెంకటయ్య లక్ష్మయ్య పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
సూర్యాపేట
మంగళవారం | ఏప్రిల్ 30, 2024 | www.navatelangana.com

గ్రంథాలయాన్ని మార్చొద్దని వినతి

నవతెలంగాణ-హుజూర్‌నగర్

పట్టణంలో ఉన్న శాఖ గ్రంథాలయం భవనాన్ని మార్చవద్దని పలువురు నిరుద్యోగులు సోమవారం మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా పలువురు నిరుద్యోగులు మాట్లాడుతూ పాత భవనం నిర్మాణంలో ఉన్నందున ప్రస్తుతం అద్దెభవనంలో గ్రంథాలయాలు నిర్వహిస్తున్నారన్నారు. రానున్న ఎలక్షన్లలో ఈ భవనాన్ని పోలీసు శాఖకు కేటా యిస్తారని వార్తలు రావడంతో భవనాన్ని మార్చవద్దని కమిషనర్‌కు వినతిపత్రం అందజేశారు. భవనాన్ని మార్చి నట్టయితే నిరుద్యోగులకు చదువుకోవడం కష్టమవుతుందని తెలిపారు.



కంచర్ల కృష్ణారెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలి

- తెలంగాణ ఉద్యమకారుడు కస్తూరి నర్సయ్య

నవతెలంగాణ-చిలుకూరు

బీఆర్ఎస్ నల్లగొండ పార్లమెంట్ అభ్యర్థి కంచర్ల కృష్ణారెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని తెలంగాణ ఉద్యమకారుడు కస్తూరి నర్సయ్య కోరారు.సోమవారం మండలంలోని బేతవోల్ గ్రామంలో ఆ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు.ప్రతి కార్యకర్తా కష్టపడి పని చేసి కంచర్ల కృష్ణారెడ్డిని గెలిపించుకోవాలని కోరారు.మండలంలోని 17 గ్రామాలలో కార్యకర్తలు శక్తివంచన లేకుండా కృషి చేసి పార్టీ గెలుపునకు నాంది పలకాలన్నారు.ఈ కార్యక్రమంలో మండల కో ఆప్షన్‌సభ్యులు ఎస్‌కె.జానిమియా, అక్కినపల్లి జానకిరామాచారి ,తాళ్లూరి శ్రీను, ములుగూరి నాగరాజు, కుర్ర అచ్చయ్య, అనంతుల వెంకటయ్య, వేనేపల్లి ఉపేందర్, పేరబోయిన వెంకటేశ్వర్లు,గట్టు వీరయ్య, గుండు నర్సయ్య, మాలోతు సైదా, నాగులు, తదితరులు పాల్గొన్నారు.

భువనగిరి ఎంపీగా జహంగీర్ గెలుపు ఖాయం

- మీడియాలో వస్తున్న తప్పుడు ప్రచారాన్ని ప్రజలు నమ్మొద్దు
- భారీ మెజారిటీతో జహంగీర్ ను గెలిపించండి
- సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యురాలు మల్లు లక్ష్మీ

నవతెలంగాణ-తిరుమలగిరి



సీపీఐ(ఎం)భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి ఎండి.జహంగీర్ గెలుపు ఎప్పుడో ఖాయమైందని,సీపీఐ(ఎం) పై మీడియాలో వస్తున్న తప్పుడు వార్తలను ప్రజలు నమ్మవద్దని, నిరంతరం ప్రజల్లో ఉండి ప్రజా పోరాటాలు నిర్వహిస్తున్న జహంగీర్‌కు ఓటేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యురాలు మల్లు లక్ష్మీ పిలుపునిచ్చారు.సోమవారం తిరుమలగిరి మండల పరిధిలోని తాటిపాముల గ్రామంలో నిర్వహించిన పార్టీ గ్రామ శాఖ సమావేశంలో ఆమె మాట్లాడారు.సీపీఐ(ఎం) అభ్యర్థి జహంగీర్‌కు ప్రజల్లో మంచిస్పందన వస్తుందన్నారు.నాలుగుపార్టీ మధ్య జరుగుతున్న ఈ ఎన్నికల సమరంలో జహంగీర్ విజయాన్ని సాధించబోతున్నారని తెలిపారు.జహంగీర్ గెలవడం ద్వారా ఈ ప్రాంత ప్రజలను దీర్ఘకాలికంగా ఇబ్బంది పెడుతున్న అనేక ప్రజా సమస్యలు పరిష్కారం కావడానికి అవకాశం రాబోతుందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 16 ఎంపీ స్థానాల్లో సీపీఐ(ఎం) పోటీలో లేదని కేవలం భువనగిరి పార్లమెంట్‌లో మాత్రమే పోటీ చేస్తున్నామన్నారు.భువనగిరి పార్లమెంట్ మినహాయించి మిగతా 16 స్థానాల్లో సీపీఐ(ఎం) ఇండియా కూటమి పొత్తులో భాగంగా కాంగ్రెస్‌కు సంపూర్ణమైన సహకారాన్ని అందిస్తుందన్నారు.భువనగిరి పార్ల మెంటులో కాంగ్రెస్‌తో ఎలాంటి పొత్తుల కలయిక లేదని తెలిపారు.తమ పార్టీ అభ్యర్థిపై ప్రజల్లో వస్తున్న విస్తృత స్పందనను చూసి ఓర్వలేక తప్పుడు కథనాలు మీడియాలో సృష్టిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.మీడియాలో వస్తున్న తప్పుడు వార్తలను ప్రజలు నమ్మవద్దని,జహంగీర్ పార్లమెంట్ పరిధిలోని 30 మండలాల ప్రజలతో 35 ఏండ్లుగా ప్రత్యక్ష సంబంధాలు కలిగి ఉన్నారన్నారు.నిరంతరం అనేక ప్రజా ఉద్యమాలు నిర్వహిస్తున్న వ్యక్తిగా అందరికీ పరిచయం అన్నారు.ఈ ప్రాంతంలోని సాగు,తాగునీరు, మూసీ జల కాలుష్యం,స్థానిక పరిశ్రమలలో స్థానికులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని ఇళ్ల పేదలకు ఇండ్లు,ఇళ్ల స్థలాలు ఇవ్వాలని డిమాండ్లతో వివిధ వృత్తులకు చెందిన ప్రజల దీర్ఘకాలిక,తాత్కాలిక సమస్యలపై పోరాటాలు నిర్వహించి అనేక విజయాలు సాధించారన్నారు.ఈ సమావేశంలో ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మట్టిపల్లి సైదులు,సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఎం.రాంబాబు, మండల కన్వీనర్ గుమ్మడవెల్లిఉప్పలయ్య, శాఖ కార్యదర్శి బొందేల అబ్రహం, నాయకులు వెంకన్న, రాములు, మల్లయ్య,మల్లేష్,తదితరులు పాల్గొన్నారు.

జోరుగా ప్రచారం

నవతెలంగాణ-చివ్వెంల



బీఆర్ఎస్ నల్లగొండ ఎంపీ అభ్యర్థి కంచర్ల కృష్ణారెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరుతూ సోమవారం బండమీది చందుపట్ల గ్రామంలో బీఆర్ఎస్ నాయకులు ప్రచారం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు జీవన్‌రెడ్డి,జెడ్పీటీసీ భూక్యాసంజీవనాయక్, పీఏసీఎస్ చైర్మెన్ మారినేని సుధీర్‌రావు, గోవింద్‌రెడ్డి, హన్మంతరావు, మండలయూత్ ఉపాధ్యక్షులు భూక్యా నాగునాయక్, చాంప్లానాయక్, అనిల్‌నాయక్, ఊట్కూరి సైదులు, రావిచెట్టు సత్యం, వీరస్వామి, సురేష్, చంటి తదితరులు పాల్గొన్నారు.

మేడే వారోత్సవాలను జయప్రదం చేద్దాం

- సీఐటీయూ జిల్లా కార్యదర్శినెమ్మాది వెంకటేశ్వర్లు

నవతెలంగాణ-సూర్యాపేట



చికాగో నగరంలోని అమరవీరుల స్ఫూర్తితో మేడే వారోత్సవాలను వాడవాడలో జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి నెమ్మాది వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. సోమవారం స్థానిక కార్యాలయంలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు.అమెరికా దేశంలోని చికాగో నగరంలో 8గంటల పనిదినాల కోసం జరిగిన మహా ఉద్యమంలో జరిగిన పోలీస్‌కాల్పుల్లో మరణించిన అమర వీరుల స్ఫూర్తితో మేడే వారోత్సవాలను జిల్లాలో జయప్రదం చేయాలని కోరారు.మోడీ ప్రభుత్వం కేంద్రంలోని అధికారంలోకొచ్చిన "ర్వాత స్వాతంత్ర్యం రాక పూర్వం నుండే బ్రిటీష్ కాలంలో కార్మిక వర్గం సాధించిన అనేక కార్మిక చట్టాలను బీజేపీ ప్రభుత్వం తుంగలో తొక్కి కార్పొరేట్ కంపెనీలకు లాభాలు తెచ్చే లేబర్‌కోడ్‌లను తెచ్చిందన్నారు.అలాంటి బీజేపీ ప్రభుత్వాన్ని రానున్న ఎన్నికల్లో ఓడించి తిరిగి చట్టాలను సాధించుకుందామన్నారు. ప్రపంచవ్యాప్తంగా జరుగుతోన్న మేడేకు రాష్ట్ర ఎన్నికల సంఘం రాత పూర్వకమైన పర్మిషన్ ఇచ్చిందని,సంబంధిత అధికారులు ఆటంకాలు లేకుండా మేడే వారోత్సవాలు జరగడానికి సహకరించాలని కోరారు.ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షుడు ఎం.రాంబాబు, ఉపాధ్యక్షులు శీలం శ్రీను, సహాయ కార్య దర్శి ఎల్క సోమన్నగౌడ్, యాకుబ్, ఎం.శేఖర్,వట్టెపు సైదులు, రణపంగ కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.



పలులాడ్జీలలో ఆకస్మికంగా తనిఖీ

నవతెలంగాణ-కోదాదరూరల్

పట్టణంలోని పలు లాడ్జీలలో పట్టణ ఎస్ఐ రంజిత్ రెడ్డి ఆధ్వర్యంలో ఆకస్మికంగా సోమవారం తనిఖీలు చేశారు.. రాత్రివేళలో లాడ్జిలలో బస చేసే వ్యక్తుల వివరాలను పరిశీలించి కొత్త వ్యక్తులను ప్రశ్నిస్తూ వివరాలు ఆరా తీశారు. ఆధార్‌కార్డులు, ఇతర వివరాల కోసం సరైన రిజిస్టర్‌ను నిర్వహించాలని లాడ్జి నిర్వా హకులకు సూచించారు. అను మానిత వ్యక్తులు, అపరిచిత వ్యక్తులు వచ్చినప్పుడు లాడ్జిలో బస చేసిన సమయంలో పోలీసులకు తప్పక సమాచారం అందించాలన్నారు. చట్టవిరుద్ధంగా ఎవరికి గదులు ఇవ్వరాదని, లాడ్జి పరిసరాలు స్పష్టంగా కనిపించేలా సీసీ కెమెరాలు తప్పనిసరిగా ఏర్పాటు చేసుకోవాలన్నారు.లాడ్జిల్లో ఎటువంటి చట్ట వ్యతిరేక కార్యకలాపాలు తావిచ్చిన చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఈ తనిఖీలో ఏఎస్ఐ పులి వెంకటేశ్వర్లు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

'ఇది కాంగ్రెస్ తెచ్చిన కరువు'

నవతెలంగాణ-పెన్‌పహాడ్

రాష్ట్రంలో నేడు ఉన్నది కాలం తెచ్చిన కరువు కాదని..కాంగ్రెస్ తెచ్చిన కరువని బీఆర్ఎస్ పార్లమంఎట్ నియోజకవర్గ ఇన్‌చార్జి ఇస్లావత్ రామచంద్రనాయక్ అన్నారు. మండలపరిధిలోని సింగారెడ్డిపాలెం, న్యూ బంజారాహిల్స్, మహ్మదాదాపురం గ్రామాల్లో సోమవారం మాజీ మంత్రి, శాసనసభ్యులు గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి ఆదేశానుసారం మే 13వ తారీకున జరగనున్న పార్లమెంట్ ఎన్నికల్లో ఆ పార్టీ అభ్యర్థి కంచర్ల కృష్ణారెడ్డి గెలుపే లక్ష్యంగా ఇంటింటి ప్రచారంలో పాల్గొని మాట్లాడారు. కేసీఆర్ అధికారంలోకి వచ్చి రైతు పొలాల్లోకి నీళ్ల తెస్తే, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి రైతు కళ్ళల్లో నీళ్ల తెచ్చిందన్నారు.కాంగ్రెస్ ఇచ్చిన హామీలు అమలు చేయలేక పోతున్నారన్నారు.ఈ కార్యక్రమములో మాజీ మంత్రి వ్యక్తిగత సహాయకులు బసిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, ఎంపీపీ నెమ్మాది భిక్షం, పార్టీ మండల అధ్యక్షుడు దొంగరి యుగంధర్, పీఏసీఎస్ చైర్మెన్లు వెన్న సీతారాంరెడ్డి, నాతాల జానకిరాంరెడ్డి, తూముల ఇంద్రసేనారావు, ముదిరెడ్డి రాజేష్‌రెడ్డి, పొదిల నాగార్జున్, జూలకంటి వెంకటరెడ్డి, యగ్గడి మురళి, కొండ జానకిరాములు, మామిడినాగయ్య మిర్యాల వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.



మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ పకడ్బందీగా చేపట్టాలి

- సెక్టార్ అధికారుల పాత్ర కీలకం
- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎస్. వెంకట్రావ్

నవతెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్



లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో సూర్యాపేట జిల్లాలోని అన్ని పోలింగ్ కేంద్రాల్లో వెబ్ కెమెరాలు అమర్చాలని జిల్లా ఎన్నికల అధికారి , కలెక్టర్ ఎస్.వెంకట్రావ్ సూచించారు.సోమవారం కలెక్టరేట్ కాన్ఫరెన్‌హాల్‌లో నోడల్ అధికారులతో నిర్వహించిన సమావేశంలో ఎస్పీ రాహుల్‌హెగ్డే, ఆదనపు కలెక్టర్ రెవెన్యూ బీఎస్.లతతో కలిసి మాట్లాడారు.అభ్యర్థుల ఉపసంహరణ అనంతరం పోటీలో నిలబడే అభ్యర్థుల ఖరారు కానుండడంతో మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్‌ను మరింత పకడ్బందీగా చేపట్టాలని సూచించారు. సువిధ పర్మిషన్లు వెంటనే ఇవ్వాలని, అలాగే అభ్యర్థులు కొన్ని వాహనాల పర్మిషన్లతో మరికొన్ని వాహనాలు ప్రచారం చేస్తే అట్టి వాహనాలు గుర్తించి కేసులు నమోదు చేయాలని తెలిపారు. దినపత్రికలు, సోషల్ మీడియాలలో వచ్చే వార్తలు, ప్రకటనలు గుర్తించి తగు చర్యలు చేపట్టాలన్నారు.నియోజక వర్గాల అసెంబ్లీ సెగ్మెంట్లలో ఎన్నికల సిబ్బందితో తరుచుగా మౌలికవసతుల కల్పనపై సమావేశాలు నిర్వహించుకోవాలని సూచించారు.విలేజ్ పోలీస్ వాలంటీర్‌లు పోలింగ్ కేంద్రాల పరిధిలో ఓటర్లకు సహాయ సహకారాలు అందించాలని, వేసవి దృష్ట్యా అన్ని కేంద్రాల్లో చల్లటి తాగునీరు, ఓఆర్ఎస్ అలాగే మెడికల్ శిబిరాలు ఉండాలని సూచించారు.వెబ్ కాస్టింగ్ నిర్దేశించిన ప్రాంతాలలో ఉండాలని అలాగే క్రిటికల్ పోలింగ్ లొకేషన్స్‌లలో ఉండాలని తెలిపారు.నల్గొండ, భువనగిరిలలో రెండేసి ఈవీఎంఎస్ వినియోగంలో ఉన్నందున బీయూలను మల్టీలపుల్ ర్యాండమైజేషన్ చేపట్టాలని సూచించారు.క్రిటికల్ ప్రాంతాలలో పోలీసు, రెవెన్యూ అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.ఎమ్మెల్సీ ఎన్నికల నోటిఫికేషన్ మే 2న విడుదలతో నామినేషన్ల స్వీకరణ 9న, 27న పోలింగ్, జూన్ 5న కౌంటింగ్ ఉంటుందని తెలిపారు.తదుపరి ఎస్పీ మాట్లాడుతూ పోలీస్, సెక్టార్ అధికారులు కేంద్రాలను ముందుగా పరిశీలన చేయాలని సూచించారు. ఎఫ్ఎస్‌టీ, ఎస్ఎస్‌టీ బృందాలు అభ్యర్థుల సమావేశాలు, ర్యాలీలను వీడియోతీయాలని, వాహనాల అనుమతులను పరిశీలించాలని సూచించారు.ఇప్పటికే క్రిటికల్ ప్రాంతాలు, కేంద్రాల్లో గట్టినిఘా ఉంచామని,సెక్టార్ అధికారులు, పోలీస్ సెక్టార్ అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు.

ప్రజలకు వేసవితాపాన్ని తీర్చడం చాలా సంతోషకరం

నవతెలంగాణ-అర్వపల్లి

చలివేంద్రం ఏర్పాటు చేసి ప్రజలకు వేసవి తాపాన్ని తీర్చడం చాలా సంతోషకరమని కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు ధరూరి యోగానందచార్యులు అన్నారు. సోమవారం మండలకేంద్రంలో అమ్మ చిరునవ్వు ఫౌండేషన్ ఫౌండేషన్ సూర్యనాయక్‌తండా వారి ఆధ్వర్యంలో నేస్తమా యూత్ వారి సహకారంతో సెంటర్‌లో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో తుంగతుర్తి నియోజకవర్గ బ్లాక్ కాంగ్రెస్ ఇన్‌చార్జి అనిరెడ్డి రాజేందర్‌రెడ్డి, కాంగ్రెస్ జాజిరెడ్డిగూడెంఅధ్యక్షులు మోరపాకసత్యం, ఎన్ఎస్ యూఐ అధ్యక్షులు వద్దిగాళ్ళ బన్నీ,కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు మేకల రాంబాబు, యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు బింగి శ్రీకాంత్,ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ అధ్యక్షుడు సాయిబాలాజీ ఉపాధ్యక్షులు సైదులు, సెక్రెటరీ నాగులు, సభ్యులు లింగుస్వామి ,రాజ్‌కుమార్,సంతోష్, వెంకటేశ్, సుమన్, పవన్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

వొకేషన్ బైబిల్ స్కూల్ ప్రారంభం

నవతెలంగాణ-కోదాదరూరల్

పట్టణంలోని నయానగర్ బాప్టిస్ట్ చర్చిలో పాస్టర్ రెవరెండ్ డాక్టర్ వి యేసయ్య ఆధ్వర్యంలో సండే స్కూల్ టీచర్స్ ట్రైనింగ్ వీబీఎస్ క్లాసులు ఘనంగా ఆదివారం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సేవా భారత్ సూర్యపేట జిల్లా సూపర్‌వైజరు ఏనుష్ టీచర్లకు చిన్నపిల్లలకు అవగాహన కల్పించారు.పాస్టర్ యేసయ్య మాట్లాడుతూ చిన్నపిల్లల హృదయాలు తడి సిమెంట్ లాంటిదన్నారు. పిల్లలు చిన్నతనం నుండే ఆధ్యాత్మికత కలిగి క్రమశిక్షణ నేర్చుకుంటారని తెలిపారు.ఈ వారం రోజులు కోదాడ బాప్టిస్ట్ సంఘం తరపున విద్యార్థులకు మధ్యాహ్న ఉచిత భోజన సదుపాయం కల్పించి, వేసవి తరగుతుల పుస్తకాలు ఉచితంగా పంపిణీ చేస్తున్నామన్నారు.ఈ కార్యాకమాలు 18 సంవత్సరాలుగా ప్రతి సంవత్సరము జరుగుతుందని, విద్యార్థులు వేసవికాలం కావడంతో అధిక సంఖ్యలో ఈ వేసవి బైబిల్ తరగతులలో స్వచ్ఛందంగా పాల్గొంటున్నారన్నారు.పాల్గొన్న వారికి చివరిరోజున బహుమతులు అందుస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ క్రిస్టియన్ కోఆప్షన్ సభ్యురాలు జానకి యేసయ్య, సండే స్కూల్ కోఆర్డినేటర్ ద్రాక్షావల్లి,టీచర్స్ తబిత,జీవని,నాన్సి, లెన్సి,అనూష, జగ్గునాయక్,రాంబాబు, ఏనోస్, తదితరులు పాల్గొన్నారు.

అన్నదానం మహాదానం

నవతెలంగాణ-కోదాదరూరల్

మాలదారులకు అన్నదాన మహాదానమని మున్సిపల్ వైస్‌చైర్మెన్ కందుల కోటేశ్వరరావు అన్నారు. సోమవారం పట్టణపరిధి శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి వారి ఆలయంలో మాలధారులకు దాతలు నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. అన్నదాతలు రంజిత్, సీతారామ్మసూర్య ప్రకాష్ శోభారాణి దంపతులు జనార్ధనాచారి నవ్య నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆలయ పూజారి కృష్ణ, మల్లెలఅనంతచారివెంకటకృష్ణ, పుల్లయ్య, సతీష్, కృష్ణ, మాలధారణ స్వాములు పాల్గొన్నారు.

వికలాంగులకు అన్నదాన కార్యక్రమం

పట్టణపరిధిలోని అశోక్‌నగర్‌లో గల మానసిక వికలాంగులకేంద్రంలో నడిగూడెం మండలం కాగిత రామచంద్ర పురానికి చెందిన కాంగ్రెస్ మహిళా మండల అధ్యక్షురాలు ముదిరెడ్డి నళిని-వెంకటరెడ్డి దంపతుల వివాహ దినోత్సవ సందర్భంగా అన్నదానం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెండ్లి రోజు వేడుకలను పురస్క రించుకుని అన్నదానం చేశారు.రూ.5వేల నగదును నిర్వాహకులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో అలుగుపల్లి మాధవరెడ్డి,నిర్వాహకులు పాల్గొన్నారు.

'ఎంపీ ఎన్నికల్లో బీజేపీకి తగిన గుణపాఠం చెప్పాలి'

నవతెలంగాణ-హుజూర్‌నగర్

రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీకి తగిన గుణపాఠం చెప్పాలని సీపీఐ జిల్లా కమిటీ సభ్యుడు కంబాల శ్రీనివాస్ అన్నారు.సోమవారం నిర్వహి ంచిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక కార్మికులకు రైతులకు, నిరుద్యోగులకు తీవ్రనష్టం వాటిల్లిం దన్నారు. ఈ కార్యక్రమంలో ఆపార్టీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు ఎల్లావుల రాములు, కౌలురైతుల సంఘం రాష్ట్ర కార్యదర్శి సూర్యనారాయణ, పట్టణ కార్యదర్శి గుండు వెంకటేశ్వర్లు, జడ శ్రీనివాస్, కందర వెంకటేశ్వర్లు,సైదిరెడ్డి,ధనరాజ్‌రెడ్డి పాల్గొన్నారు.

ఆదిరెడ్డి ఆశయ సాధనకు కృషి చేయాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గసభ్యులు కోటగోపి

నవతెలంగాణ-మునగాల

కాంగ్రెస్ గూండాల చేతిలో హత్యగావించబడిన మునగాల పరగణా ముద్దుబిడ్డ, నర్సింహులగూడెం కమ్యూనిస్టు యోధుడు ముదిరెడ్డి ఆదిరెడ్డి ఆశయ సాధన కోసం ఉద్యమించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కోటగోపి పిలుపునిచ్చారు.సోమవారం ఆదిరెడ్డి 27వ వర్ధంతి సందర్భంగా నర్సింహులగూడెంలో ఆయన చిత్రపటానికి పూలమాలలేసి నివాళు లర్పించి మాట్లాడారు.మునగాల పరగణాలో పేద ప్రజల హక్కుల కోసం ఆదిరెడ్డి అనేక పోరాటాలు చేశారని పేర్కొన్నారు.మునగాల పరగణాలో భూస్వాముల ఆధీనంలో ఉన్న ప్రభుత్వ భూముల్లో ఎర్రజెండాలు పాతి పోరాటాలు నిర్వహించి అనేక మంది పేదలకు భూపంపిణీ చేశారని గుర్తు చేశారు. రైతుసంఘం కోదాడ డివిజన్ అధ్యక్షునిగా పనిచేసి రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై అలుపెరగని పోరాటాలు నిర్వహించారన్నారు.మునగాల పరగణాలో కమ్యూనిస్టు పార్టీపై అనేక నిర్బంధాలు కొనసాగుతున్నా వాటన్నింటిని అధిగమిస్తూ పార్టీని నిర్మించడంలో,కాపాడడంలో ఆదిరెడ్డి చేసిన కృషి మరువలేనిదన్నారు.కోదాడ నియోజకవర్గ ప్రాంత పేదప్రజల్లో మన సుల్లో సుస్థిరమైన స్థానాన్ని నిలుపుకున్న మహానాయకుడు ఆదిరెడ్డి అని కొనియాడారు.ఆదిరెడ్డి ఆశయాలు సాధించాలంటే నేటి ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలపై పోరాటాలు నిర్వహించాలన్నారు.రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో దేశంలో ప్రజాస్వామ్యాన్ని ,లౌక్యతత్వాన్ని కాపాడుకోవడం కోసం బీజేపీని ఓడించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ కార్యదర్శి మారం వెంకట్‌రెడ్డి, గ్రామ శాఖా నాయకులు పిడమర్తి అబ్రహం, ఉబ్బపెళ్లిసత్యనారాయణ, సోమపంగునర్సయ్య, సోమపంగుశరబంధ,నందిపాటి శేఖర్, వెంకటేశ్వర్లు, పోకలగామయ్య, పోకలవెంకన్న, మైసయ్య, పిడమర్తి నాగయ్య, పిడమర్తి వెంకన్న, సోమపంగు సీతారాములు, సోమపంగునాగేశ్వరరావు, ఆంజనేయులు, కాంపాటిప్రశాంత్, కాంపాటిఎల్లయ్య, కాంపాటి వెంకన్న, ఉయ్యాలలక్ష్మీ, చిర్రా లక్ష్మీ సోమపంగు ఈదమ్మ, సాయమ్మ, చిర్ర లింగమ్మ తదితరులు పాల్గొన్నారు.



మునగాలలో..



కోదాడలో..

మునగాలలో...

మునగాల పార్టీ కార్యాలయంలో పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో ఆదిరెడ్డి వర్ధంతి సభ నిర్వహించారు.ఈ సందర్భంగా పలువురు పార్టీ నాయకులు ఆదిరెడ్డి చిత్రపటానికి పూలమాలలేసి జోహార్లర్పించారు.ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు మెదరమెట్ల వెంకటేశ్వరరావు, మండల కార్యదర్శి చందా చంద్రయ్య, జిల్లా కమిటీ సభ్యులు దేవరంవెంకటరెడ్డి, నాయకులు బుర్రి శ్రీరాములు, మాజీ సింగిల్ విండో చైర్మెన్ దేశిరెడ్డి స్టాలిన్‌రెడ్డి, మండల కార్యవర్గ సభ్యులు ఎస్‌కె.సైదా, మాజీ సర్పంచ్ జూలకంటి కొండారెడ్డి, మాజీ ఎంపీటీసీ జూలకంటి విజయలక్ష్మి, వీరబోయిన వెంకన్న, బచ్చలకూర స్వరాజ్యం, పలువురుమండల కమిటీ సభ్యులు శాఖా కార్యదర్శులు పాల్గొన్నారు.

కోదాదరూరల్ : పేదల కోసం పేద ప్రజల కోసం అహర్నిశలు కృషిచేసి అశువులు బాసిన అమరవీరుడు ముదిరెడ్డి ఆదిరెడ్డి ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కమ్యూనిస్టు పార్టీని ముందుకు తీసుకెళ్లాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మెదరమెట్ల వెంకటేశ్వరరావు అన్నారు.పట్టణంలో ముదిరెడ్డి ఆదిరెడ్డి 27వ వర్ధంతిని సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయనమ ఆట్లాడుతూ సీపీఐ(ఎం) నియోజకవర్గ నాయకునిగా మునగాల మండలం నర్సింహులగూడెం గ్రామంలో పుట్టి విద్యార్థి దశ నుండే ఉద్యమాలు అలవర్చుకొని ప్రజా ఉద్యమాలు చేస్తూ ఆ పరగణలో ఉన్న పేదవారికి అండగా ఉంటూ అణగారిన వర్గాల పేద ప్రజలకు బంజరాయి భూములు పంచి పేదలను ఐక్యం చేస్తూ కమ్యూనిస్టు పార్టీని ముందుకు నడిపించిన దాంట్లో ఆదిరెడ్డి ముఖ్య పాత్ర పోషించారన్నారు.ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) టౌన్ కార్యదర్శి ఎం.ముత్యాలు, శ్రీనివాస్, రాములు, వెంకన్న, సైదులు, కోటేశ్వర్‌రావు, నాగరాజు, మధు, వెంకటేశ్వర్లురెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



బీఆర్ఎస్ అభ్యర్థిని గెలిపించాలి

- మాజీ ఎమ్మెల్యే గాదరికిశోర్‌కుమార్

నవతెలంగాణ-తిరుమలగిరి

మే 13వ తేదీన జరగనున్న పార్లమెంటు ఎన్నికల్లో బీఆర్ఎస్ భువనగిరి ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న క్యామ మల్లేష్‌యాదవ్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ పిలుపునిచ్చారు. సోమవారం తిరుమలగిరి మున్సిపల్ కేంద్రంలోని తన నివాసంలో జరిగిన తిరుమలగిరి మండలం ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన ప్రసంగించారు.,బూటకపు వాగ్దానాలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ కు ఈ ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పాలని కోరారు.అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లో ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నీ అమలు చేస్తామని చెప్పి నేటి వరకు అమలు చేయడంలో ముఖ్యమంత్రి విఫలమయ్యారని ఆరోపించారు. గ్రామాల్లో రైతులు ప్రజలు సాగు, తాగునీటి కోసం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు.సాగునీరు లేక రైతాంగం వేసిన పంటలు ఎండిపోయి గిట్టుబాటు ధర రాక రైతులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామాల్లో మంచినీటి ఎద్దడి తీవ్రంగా ఉందన్నారు.ఎంపీ ఎన్నికల్లో కాంగ్రెస్ మోసపూరిత విధానాలను తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో బీఆర్ఎస్ మండల శాఖ అధ్యక్షులు సంకేపల్లి రఘునందన్‌రెడ్డి, మాజీ ఎంపీపీ కొమ్మినేని సతీష్‌కుమార్, జెడ్పీటీసీ దూపటి అంజలిరవీందర్, మండలకార్యదర్శి తెడ్డు భాస్కర్, మాజీ గ్రంథాలయ చైర్మెన్ మోడేపు సురేందర్,ఎండి.షకీల్,యాకుబ్‌నాయక్, కొమ్ము భిక్షం పాల్గొన్నారు.

వేర్వేరు ఘటనలలో రెండుగేదెలు మృతి

నవతెలంగాణ-అర్వపల్లి



మండలపరిధిలోని తిమ్మాపురం గ్రామానికి చెందిన రైతు కందుకూరి సోమయ్య ఎద్దు ఫెన్సింగ్ వైర్లకు చిక్కుకొని మృతి చెందింది.మృతి చెందిన ఎద్దు విలువ సుమారు రూ.30 వేలు ఉంటుందని బాధిత రైతు విలపించాడు.ప్రభుత్వం తనను ఆదుకోవాలని కోరాడు.నాణ్యతండాలో విద్యుత్ షాక్‌తో ఆవు మృతి చెందింది. నాణ్య తండాలో తండాకు చెందిన గుగులోతు మల్లయ్య ఆవు పొలాల వద్దకు వెళ్లి మేస్తుండగా ఎల్టీ లైన్ తెగి ఆవుపై పడి మృతి చెందింది. ఈ ఆవు విలువ రూ.60 వేల ఉంటుందని బాధిత రైతు వాపోయాడు.తనను ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలని కోరుతున్నాడు.

లక్ష్మయ్య, జిమ్మిలాల్ దంపతులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-తిరుమలగిరి

తిరుమలగిరి మున్సిపల్ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో తిరుమలగిరి మున్సిపల్ కేంద్రానికి చెందిన పలువురి వివాహ వార్షికోత్సవ వేడుకల్లో పాల్గొని ఆశీర్వదించిన తుంగతుర్తి శాసనసభ్యులు సభ్యులు మందుల సామేలు ఆశీర్వదించారు. తుంగతుర్తి నియోజకవర్గ మీడియా ఇన్‌చార్జి కందుకూరి లక్ష్మయ్య- మంగ ,కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్,గుండెపూరి గ్రామ ఎంపీటీసీ ధరావత్ జుమ్మిలాల్, పద్మ వివాహ వార్షికోత్సవం సంద ర్భంగా జరిగిన వేడుకల్లో పాల్గొని వారిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు ఎలిసోజు నరేష్, పట్టణ అధ్యక్షులు పేరాల వీరేష్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాల కుర్తి రాజయ్య, సీనియర్ నాయకులు సుంకరి జనార్ధన్, కిష్టా నాయక్, రాములు నాయక్, రాము గౌడ్, రవి నాయక్, కుమ్మం సతీష్, పానుగంటి గణేష్ వెంకన్న, గణేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.





నవతెలంగాణ
యాదాద్రి భువనగిరి
3
మంగళవారం | ఏప్రిల్ 30, 2024 | www.navatelangana.com

మృతుని కుటుంబానికి చేయూత



నవతెలంగాణ-మోత్కూర్

మృతుని కుటుంబానికి గ్రామస్తులు, స్నేహితులు అండగా నిలిచి చేయూతనిచ్చారు. మోత్కూర్ మున్సిపాలిటీ పరిధిలోని ఆరెగూడెం గ్రామానికి చెందిన దేవర శ్రీశైలం ఇటీవల మృతి చెందగా ఆ కుటుంబాన్ని ఆదుకోవడానికి ముందుకొచ్చిన గ్రామస్తులు రూ.46,016, స్నేహితులు రూ.35 వేలు, కురుమ సంఘం రూ.22 వేలు సేకరించి సోమవారం ఆ కుటుంబాన్ని పరామర్శించి రూ.లక్షా 3016 అందజేశారు. శ్రీశైలం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులకు మనోధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ మాజీ చైర్మన్ కొణతం యాకూబ్ రెడ్డి, కాంగ్రెస్ మండల నాయకుడు బద్దం నాగార్జున రెడ్డి, నల్ల మధు, బద్దం దిలీప్, చేకూరి నాగన్న, నర్సింహ, కన్నెబోయిన పరమేష్, దేవర శంకర్, కృష్ణ, సామ నర్సిరెడ్డి పాల్గొన్నారు.

కాంగ్రెస్ విస్తృతస్థాయి ప్రచారం



నవతెలంగాణ-మోటకొండూర్

మండలంలోని మాటూర్ గ్రామంలో భువనగిరి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి గెలుపు కోరుతూ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు యెల్లంల సంజీవరెడ్డి ఆధ్వర్యంలో సోమవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ వంగపల్లి మహేందర్, మాటూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు, యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు, కాంగ్రెస్ మండల నాయకులు, మహిళ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, ఎన్ఎస్‌యూఐ నాయకులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

సమస్యలను విస్మరించిన గత ఎంపీలు !

- గత 3 పర్యాయాలు ఎంపీల కృషి శూన్యమంటూ ఆరోపణలు
- నియోజకవర్గ అభివృద్ధికి పైసా కేటాయించలేదంటూ విమర్శలు

నవతెలంగాణ-సంస్థాన్ నారాయణపురం

మండలంలో ప్రధానంగా భూ సమస్య, సాగునీరు, రోడ్లు, చేనేత కార్మిక, నిరుద్యోగులకు ఉపాధి కల్పన వంటి సమస్యలు ఈ ప్రాంత ప్రజలను పట్టిపీడిస్తున్నాయి. వీటిని పరిష్కరించడంలో గతంలో మూడు పర్యాయాలు ఎన్నికైన ఎంపీలు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, బూర నర్సయ్య గౌడ్ కోమటిరెడ్డి వెంకటరెడ్డి చేసిన కృషి శూన్యమని ప్రజలు ఆరోపిస్తున్నారు. అంతకుముందు రాజకీయ నాయకులకు పెట్టుబడిదారుగా ఉన్న కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి 2019 పార్లమెంటు ఎన్నికల్లో రాజకీయ రంగ ప్రవేశం చేశారు. మునుగోడు మండలం చలిమెడ వద్ద వేలాది మందికి చికెన్ భోజనాలు పెట్టి హైపు సృష్టించారు. డబ్బులు ఉన్న వ్యక్తిగా ఈ ప్రాంత ప్రజల్లో స్థానం సంపాదించారు. 2009 ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నుంచి భువనగిరి ఎంపీగా పోటీ చేశారు. టీడీపీ బలపరిచిన సీపీఐ(ఎం) అభ్యర్థి నోముల నరసింహయ్యపై విజయం సాధించారు. ఐదేండ్లు ఎంపీగా ఉన్న రాజగోపాల్ రెడ్డి ఈ ప్రాంత అభివృద్ధికి ఆయన చేసిన కృషి ఏమి లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. 2014లో జరిగిన ఎన్నికల్లో రాష్ట్రవ్యాప్తంగా బీఆర్ఎస్ ప్రభంజనం వీస్తుండడంతో బీఆర్ఎస్ నుంచి పోటీ చేసిన బూర నర్సయ్య గౌడ్ తాజా మాజీ ఎంపీ అయిన కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డిపై 30,494 ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు. దీంతో కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి తెలంగాణ సెంటిమెంట్ వల్ల ఓటమికి గురయ్యారు. 2014లో గెలుపొందిన బోర నర్సయ్య గౌడ్ స్వతహాగా తన పార్లమెంటు నియోజకవర్గం పర్యటించిన దాఖలాలు లేవు అనే విమర్శలు వినిపిస్తున్నాయి అప్పుడే ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి పిలిస్తే తప్ప ప్రభుత్వ కార్యక్రమాలకు రాని పరిస్థితి దాపురించింది. ఐదేళ్లపాటు ఎంపీగా కొనసాగుతూనే ఈ ప్రాంత అభివృద్ధికి ఒక రూపాయి కేటాయించింది లేదు అనే విమర్శలు సైతం వినిపిస్తున్నాయి. 2019లో నిర్వహించిన పార్లమెంటు ఎన్నికల్లో తాజా మాజీ ఎంపీ అయినా బూర నర్సయ్య గౌడ్ అభివృద్ధిలో నిర్లక్ష్యం చేసినందున కాంగ్రెస్ నుంచి పోటీ చేసిన కోమటిరెడ్డి వెంకటరెడ్డి చేతిలో స్వల్ప 5,219 పరాజయం పాలయ్యారు. బూర నర్సయ్య గౌడ్ పై విజయం సాధించిన కోమటిరెడ్డి వెంకటరెడ్డి వచ్చిన మెజారిటీ ఓట్లల్లో3625 ఓట్లు మునుగోడు నియోజకవర్గం లోని మెజార్టీ వచ్చినప్పటికీ ఒక నారాయణపురం మండలంలోని 1368 ఓట్ల మెజార్టీ సాధించిన వెంకట్ రెడ్డి ఎన్నికల ప్రచారంలో గాని గెలుపొందిన కదా అని మునుగోడు నియోజకవర్గం మండలాన్ని గాని ఒక్కసారి వచ్చిన చరిత్ర లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. రాకపోయినా పడకే తన అభివృద్ధి నిధుల్లో నుంచి ఒక్క రూపాయి కూడా మండలానికి ఖర్చు చేసిన దాఖలాలు లేవనే విమర్శలు వినిపిస్తున్నాయి. అప్పటివరకు మునుగోడు ఎమ్మెల్యేగా ఉన్న కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి తన అన్న గెలుపు బాధ్యతను భుజాన వేసుకొని పనిచేయడంతో వెంకటరెడ్డి మునుగోడు నియోజకవర్గం నుంచి అత్యధిక



మెజార్టీ సాధించారు. అధిక ఓట్లను ఇచ్చిన ఈ ప్రాంత ప్రజల అభివృద్ధికి వెంకటరెడ్డి ఏమి అభివృద్ధి నిధులు కేటాయించలేదు.ఎంపీగా వెంకట్ రెడ్డి మునుగోడులో పర్యటిస్తే తమ్ముడు తన దాపు ఎక్కడ పడిపోతుందో అనే భయంతో తమ్ముడు రాజగోపాల్ రెడ్డి ఎంపీ అయిన వెంకటరెడ్డిని మునుగోడు నియోజకవర్గానికి రాకుండా రాజగోపాల్ రెడ్డి అడ్డుకున్నట్లు ప్రచారం జరిగింది. మే 13న జరగనున్న ఎన్నికల్లో బిజెపి నుంచి పోటీ చేస్తున్న మాజీ ఎంపీ బూర నర్సయ్య గౌడ్ మండల కేంద్రంలో ఇటీవల నిర్వహించిన కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతూ రాచకొండ ప్రాజెక్టు నా (డ్రీమ్) కలల ప్రాజెక్టు అన్నారు. ఐదేళ్లు ఎంపీగా ఉన్నప్పుడు రాచకొండను పట్టించుకోని బూర నర్సయ్య గౌడ్ ఈ ప్రాంత ప్రజల ఓట్లను మరోసారి దండుకునేందుకు రాచకొండ కలల ప్రాజెక్టు అని అనడంలో అర్థం లేదని ప్రజలు రూపిస్తున్నారు.

మండలంలోని సమస్యలు

మండలంలో ప్రధానంగా భూ సమస్య నెలకొంది రాచకొండలో సర్వేనెంబర్ 273, 192, 106లలో వైయస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ఈ ప్రాంత గిరిజనులకు పేదలకు లావుని పట్ట పాసుబుక్కులు ఇచ్చారు. అప్పటినుంచి సేద్యం చేసుకుంటున్న వందలాదిమంది ఈ ప్రాంత గిరిజనులు పేదల భూములను బీఆర్ఎస్ ప్రభుత్వం వచ్చాక దానిలో పేర్ల తొలగించి భూములకు దూరం చేసింది. నాటి నుంచి నేటి వరకు గిరిజనులు పేదలు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరుగుతూ కనబడ్డ నాయకుడి నల్ల తమ భూమి పై తమకు హక్కులు కల్పించాలని వేడుకుంటూనే ఉన్నారు. అయినా ఈ ప్రాంతం నుంచి గెలుపొందిన ప్రజాప్రతినిధులు అయినా ఎమ్మెల్యేలు ఎంపీలు వారి సమస్యను పరిష్కరించిన పాపాన పోలేదు. మండలంలోని కంకణాలగూడెం గ్రామ పరిధిలోని సర్వే నెంబర్ 114లో వందలాది మంది పేదలకు పట్టాలు ఇచ్చిన ప్రభుత్వం టీఆర్ఎస్ ప్రభుత్వం వచ్చాక తిరిగి స్వాధీనం చేసుకున్నట్లు ఆ గ్రామ పేదల ఆరోపిస్తున్నారు. రాచకొండ లోని వెల్దాం పాడు ప్రాంతంలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట కాలంలో వందలాది మంది రైతులు భూములను సదులు చేసుకుని సాగు చేసుకుంటున్న భూములకు నేటికి పట్టాలి ఇవ్వకపోవడంతో ఆ రైతుల ఇబ్బందులకు గురవుతున్నారు. మండలంలోని పుట్టపాక గ్రామంలో వందలాది మంది చేనేత కార్మికులు చేతినిండా పని దొరకక కేంద్ర ప్రభుత్వం నూ,రంగు,రసాయనాల ఒంటి మోడీ సరుకుల ధరలు పెరగడంతో ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. వారికి ఇవ్వాల్సిన సబ్సిడీలు ఇవ్వకపోవడంతో ఆర్థిక ఇబ్బందులతో బతుకులేడిస్తున్నారు. పుట్టపాక గ్రామంలో తాగునీటి సమస్య ప్రజలను వేధిస్తుంది. నూటకి 70 శాతం మంది ఆ గ్రామ ప్రజలు కిడ్నీల వ్యాధులకు గురవుతున్నారు. మండలంలోని అల్లందేవి చెరువు అడ్డరోడ్డు నుండి గొల్లగూడెం,నాగం వారి గూడెం,చిమిరాల నుంచి కోతులాపురం వంటి అనేక గ్రామాలకు అంతర్గత రోడ్లు నిర్మిస్తామని హామీలు ఇచ్చిన ప్రజాప్రతినిధులు పట్టించుకోకపోవడంతో ప్రయాణించేందుకు ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు.మండలంలో ఎట్లాంటి సాగునీటి వనరులు లేవు.ఈ ప్రాంత ప్రజల సాగునీటి సౌకర్యం కోసం నిర్మిస్తామన్న శివన్న గూడెం ప్రాజెక్టు అసంపూర్తిగానే మిగిలిపోయింది.ఆ ప్రాజెక్టులోకి నీళ్ల వచ్చే కాలువల పనులు ప్రారంభానికే పరిమితమయ్యాయి.శివన్న గూడెం ప్రాజెక్టుకు అనుసంధానంగా రాచకొండలో నిర్మిస్తామన్న ఎత్తిపోతల ప్రాజెక్టు ప్రకటన పరిమితమైంది.నిధులు కేటాయిస్తున్నట్లు చెప్పిన ప్రభుత్వం ఇప్పటికి అతిగతి లేదు.



ఈ ప్రాంత అభివృద్ధికి వారు చేసింది ఏంది ?

- ప్రజలకు వివరించాలని సీపీఐ(ఎం) అభ్యర్థి ఎండి జహంగీర్ డిమాండ్

నవతెలంగాణ-సంస్థాన్ నారాయణపురం

భువనగిరి ప్రాంత అభివృద్ధి వారు చేసింది ఏందో ప్రజలకు వివరించే ధైర్యం ఉందా ? అని సీపీఐ(ఎం) భువనగిరి పార్లమెంటు అభ్యర్థి ఎండి జహంగీర్ విపక్షాలను ప్రశ్నించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం యాదాద్రి భువనగిరి జిల్లా నారాయణపురం మండలంలోని పుట్టపాక మల్లారెడ్డి గూడెం సర్వేలు బుజ్జా అల్లం దేవి చెరువు కొత్తలాపురం తిమ్మిరియాల కంకణాలగూడెం నారాయణపురం మహ్మదాబాద్మ గుడిల్యాపురం గ్రామాల్లో నిర్వహించిన రోడ్ షోలో ఆయన మాట్లాడారు. ఈ ఎన్నికలు దేశ భవిష్యత్తుకు సంబంధించినవన్నారు. ఆచితూచి ఓట్లు వేయాలన్నారు. ఐదేండ్లు ఎంపీగా ఉన్న బూర నర్సయ్య గౌడ్ మరో 5 ఏళ్ల చొప్పున పదవులు అనుభవించిన కోమటిరెడ్డి బ్రదర్స్ భువనగిరి ఒక రూపాయి కేటాయించలేదన్నారు. ఈ ప్రాంత ప్రజలకు సాగునీరు అందించేందుకు నిర్మించ తలపెట్టిన పాలమూరు రంగారెడ్డి పథకంలో అంతర్భాగంగా మైన చర్లగూడెం రిజర్వాయర్ నిర్మాణానికి నిధులు తేవడంలో పూర్తిగా విఫలమయ్యారన్నారు. ఈ ప్రాంత నిరుద్యోగ యువతకు స్థానిక పరిశ్రమలలో ఉపాధి కల్పించడంలో విపలం చెందారన్నారు.పరిశ్రమలు వెదజల్లే కాలుష్యంతో రైతులు, ప్రజలు ఇబ్బందులు పడుతున్న కనీసం ప్రశ్నించిన పాపన్న పోలేదన్నారు. పదవులు ఉన్నా లేకున్నా ఈ ప్రాంత ప్రజా సమస్యలపై నికరంగా పోరాడే సీపీఐ(ఎం) అన్నారు. తమ పోరాట ఫలితంగానే అంగన్వాడీలు, ఆశాలు, గ్రామపంచాయతీ, భవన నిర్మాణం కార్మికులు, వీఆర్ఏలకు జీతం పెరిగిందన్నారు. తనను గెలిపిస్తే అభివృద్ధి అంటే చేసి చూపిస్తానన్నారు. గ్రామ గ్రామాల్లో కూలీలను, పేదలను, మహిళలను ఆప్యాయంగా పలకరచారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) యాదాద్రి భువనగిరి జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు దోనూరు నర్సిరెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు జి శ్రీనివాస చారి, డివైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి ఆనగంటి వెంకటేష్,సీనియర్ నాయకులు దొంతగోని పేద్దులు, తుమ్మల నర్సిరెడ్డి, పిట్ట రాములు, శివశట్టి లాలయ్యా, కర్తాల భిక్షం, జనిగల నరసింహ, సుదర్శనచారి, కళాకారులు ఉన్నారు.

బీఆర్ఎస్ టౌన్ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా యాదయ్య

నవతెలంగాణ-మోటకొండూర్

మండల కేంద్రంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు బొట్ల యాదయ్య ఆధ్వర్యంలో బీఆర్ఎస్ మోటకొండూర్ టౌన్‌వర్కింగ్ ప్రెసిడెంట్‌గా భూమండ్ల యాదయ్యని నియమించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి పన్నాల అంజిరెడ్డి బిఆర్ఎస్ నాయకులు ఎగ్గిడి కృష్ణ అనంతుల జంగారెడ్డి ఎండి బురాన్ జీవికపల్లి వెంకటేష్ నక్కిర్త ఉప్పలయ్య మల్గ వెంకటేష్ లోడే యాదగిరి బొట్ల ప్రశాంత్ బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



ఇంటర్ ఫలితాల్లో శ్రీచైతన్య ప్రభంజనం

నవతెలంగాణ-భువనగిరి అర్బన్

తెలంగాణ ఇంటర్మీడియట్ బోర్డ్ ప్రకటించిన ఫలితాలలో శ్రీ చైతన్య కోఎడ్యుకేషన్ జూనియర్ కళాశాల విద్యార్థులు ప్రభంజనం సృష్టించారని కళాశాల చైర్మెన్ గడ్డం శ్రీనివాస్, కళాశాల కరస్పాండెంట్ దరిపల్లి ప్రవీణ్ కుమార్ తెలిపారు. సోమవారం భువనగిరి పట్టణ కేంద్రంలోని శ్రీ చైతన్య కళాశాలలో నిర్వహించిన విద్యార్థులకు అభినందన సభలో వారు మాట్లాడారు. తమ విద్యార్థులు రాష్ట్రస్థాయి, జిల్లాస్థాయి ర్యాంకులు సాధించారన్నారు. ఎంపీసీలో కే.నవ్య 974/1000, బైపీసీలో ఎం.అర్చనా జ్యోతి 906/1000, సీఇసీలో ఎం.తేజస్వి 834/1000, ఎంపీసీలో అయేషా 454/470, బైపీసీలో రుమాన 419/440, సీఇసీ లో డి.అంజలి 462/500 అత్యధిక మార్కులు సాధించాలని తెలియజేశారు. ఇదే ఉత్సాహాన్ని ఎంసెట్, నీట్ నందు ఉత్తమ ర్యాంకులు సాధించే దిశగా ముందుకెళ్లాలనిన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ అంబోజు మల్లేష్, కళాశాల డైరెక్టర్లు యంపల కొండల్ రెడ్డి, కొరటి కంటి శ్రీధర్ గౌడ్ అధ్యాపకులు పోతన్ రాము, స్టీఫెన్, మురళి, సదానందం, సంతోష్, శ్రావణి, శ్రీలత, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

హామీల అమల్లో కాంగ్రెస్ విఫలం

మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్

నవతెలంగాణ-మోత్కూర్



కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో గెలుపొందడానికి ఎన్నో హామీలు ఇచ్చి ప్రజల మభ్యపెట్టిందని, అధికారంలోకి వచ్చి ఆ హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ విమర్శించారు. మోత్కూర్ మున్సిపల్ కేంద్రంలో సోమవారం మండల మున్సిపాలిటీ కార్యకర్తల సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని, ఎంపీ ఎన్నికల్లో బీఆర్ఎస్ భువనగిరి ఎంపీ అభ్యర్థి క్యామ మల్లేష్ గెలుపు కోసం పార్టీ శ్రేణులు కలిసికట్టుగా కృషి చేయాలని కోరారు. మే 10న ఎంపీ అభ్యర్థి క్యామ మల్లేష్ గెలుపు కోసం మోత్కూర్ లో నిర్వహించే బైక్ ర్యాలీని విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో మండల అధ్యక్షుడు పొన్నెబోయిన రమేష్, సింగిల్ విండో చైర్మన్ కంచర్ల అశోక్ రెడ్డి, మదర్ డెయిరీ డైరెక్టర్ రచ్చ లక్ష్మీనర్సింహారెడ్డి, వైస్ ఎంపీపీ బుశిపాక లక్ష్మీ మార్కెట్ మాజీ చైర్మన్లు కొణతం యాకూబ్ రెడ్డి, టి.మేఘారెడ్డి, నాయకులు కొండా సోంమల్లు, బయ్యని పిచ్చయ్య, దబ్బేటి శైలజ, మర్రి అనిల్ కుమార్, మల్లం అనిత, కట్ట ఇంద్రజ్యోతి, దాసరి తిరుమలేష్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షునిగా జంగ శ్రీను

నవతెలంగాణ-మోత్కూర్

బీఆర్ఎస్ మోత్కూర్ మున్సిపాలిటీ అధ్యక్షునిగా జంగ శ్రీను నియమితులయ్యారు. బీఆర్ఎస్ మున్సిపాలిటీ అధ్యక్షునిగా పని చేసిన బొడ్డుపల్లి కళ్యాణ్ చక్రవర్తి ఇటీవల పార్టీకి, అధ్యక్ష పదవికి రాజీనామా చేయడంతో తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ సోమవారం పట్టణ అధ్యక్షునిగా శ్రీనును నియమించారు. బీఆర్ఎస్ ఆవిర్భావం నుంచి శ్రీను పార్టీలోనే పని చేస్తూ యువజన విభాగం రాష్ట్ర కార్యదర్శిగా, సింగిల్ విండో డైరెక్టర్‌గా, మోత్కూర్ ఎంపీటీసీగా పనిచేశారు. శ్రీను నియామకం పట్ల పార్టీ శ్రేణులు హర్షం వ్యక్తం చేశారు.

బీజేపీ శక్తులను ఓడించాలి

- సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యురాలు బట్టుపల్లి అనురాధ

నవతెలంగాణ-భువనగిరి అర్బన్



ఈ పార్లమెంట్ ఎన్నికల్లో మతోన్మాద బీజేపీ శక్తులను ఓడించాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యురాలు బట్టుపల్లి అనురాధ అన్నారు. సోమవారం భువనగిరి పట్టణ కేంద్రంలోని హౌసింగ్ బోర్డ్, ప్రగతినగర్‌లో సీపీఐ(ఎం) అభ్యర్థిని గెలిపించాలని కోరుతూ ఇంటింటి ప్రచారం నిర్వహించామని తెలిపారు. భువనగిరి పార్లమెంట్ స్థానంలో సీపీఐ(ఎం) బరిలో ఉంటుందని సోషల్ మీడియాలో వచ్చే అసత్య ప్రచారాలను నమ్మవద్దనిన్నారు. బీజేపీకి వ్యతిరేకంగా మాట్లాడుతున్న లౌకికవాదుల పైన మతతత్వ శక్తులు దాడులు చేస్తున్నాయన్నారు. 10 ఏండ్ల కాలంలో ప్రశ్నించే గొంతుకల పైన అనేక దాడులు నిర్వహించారని తెలియజేశారు. ప్రజా సమస్యల పైన నిరంతరం సీపీఐ(ఎం) ప్రజా పోరాటాలు నిర్వహిస్తుందనిన్నారు. ఈ పార్లమెంట్ ఎన్నికల్లో మతతత్వ శక్తులను ఓడించి ప్రజా సమస్యల పైన పోరాడగలిగే శక్తి ఉన్న భువనగిరి పార్లమెంట్ సీపీఐ(ఎం) అభ్యర్థి జహంగీర్ సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుపై ఓట్లు వేయాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో రజక వృత్తిదారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు గుమ్మడి రాజు నరేష్, సాయి శేషగిరిరావు, వనం రాజు కల్లూరి నాగమణి, చింతల శివ, కొత్త లక్ష్మయ్య, కల్లూరి విశాల్ పాల్గొన్నారు.

ఆహార పదార్థాలు కల్తీ లేకుండా చూడాలి



నవతెలంగాణ-భువనగిరిఅర్బన్

భువనగిరి పట్టణంలోని హోటల్స్‌లో ఆహార పదార్థాలు కల్తీ లేకుండా చూడాలని ఫుడ్ సేఫ్టీ డిజిగ్నేటెడ్ అధికారి డాక్టర్ ఎం సుమన్ కళ్యాణ్, ఫుడ్ సేఫ్టీ అధికారి స్వాతి అన్నారు. భువనగిరి పట్టణంలోని రహదారిలో ఉన్న పలు హోటల్స్ పైన ఆకస్మిక దాడులు నిర్వహించామని తెలిపారు. అపరిశుభ్రత ఉన్న హోటల్స్‌ను గుర్తించి శుభ్రంగా ఉంచాలని లేనిచో చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. హెూటల్స్ లో శాంపిల్ సేకరించి హైదరాబాదులో టెస్టింగ్ ల్యాబ్ పంపించి ఆహార శాంపుల్స్ కల్తీ అని తేలినట్లయితే చట్టపరమైన చర్యలు ఉంటాయనిన్నారు. ఈ మధ్యకాలంలో పది హెూటల్స్ లో సేకరించిన ఫుడ్ శాంపిల్స్ సబ్ స్టాండర్డ్ అని తేలగా రూ 2,50,000 జరిమానా విధించడం జరిగిందనిన్నారు. ప్రజలకు అందించే ఆహార పదార్థాలు కల్తీ లేకుండా ఆరోగ్యంగా ఉండే విధంగా చూసుకోవాలని హెూటల్స్ యాజమాన్యాలను ఫుడ్ సేఫ్టీ అధికారులు హెచ్చరించారు.

తొందరపాటు నిర్ణయాలు తీసుకోవద్దు

- 10వ తరగతి ఫలితాలు వస్తున్న నేపథ్యంలో జిల్లా వైద్యాధికారి వై పాపారావు సూచన

నవతెలంగాణ-భువనగిరి



10వ తరగతి పరీక్షా ఫలితాలు వస్తున్న సందర్భంలో విద్యార్థులు ఎవరూ తొందరపడి ఎలాంటి నిర్ణయాలు తీసుకోవద్దని, జీవితము ఒక వరం క్షనికావేశంలో దానిని శూన్యం చేయరాదని జిల్లా వైద్యాధికారి వై పాపారావు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. చదువు జీవితంలో ఒక భాగం మాత్రమే చదివే జీవితం కాదన్నారు. చదువులో ఫెయిల్ అయినవారు వ్యాపారాల్లో ఉన్నతంగా రాణిస్తున్నారని తెలిపారు. చదువులో ఫెయిల్ అయినంత మాత్రాన జీవితము అయిపోయినట్టు కాదన్నారు. ఫెయిల్ అయిన వారు ఎలాంటి ఒత్తిడికి గురికావద్దన్నారు. ఒకటవ తరగతి నుంచి పదవ తరగతి వరకు 50 పరీక్షలు పాసైతేనే వచ్చారని, ఈ ఒక్క పరీక్షలో ఫెయిల్ అయినంత మాత్రాన జీవితంలో ఓడిపోయినట్లు కాదన్నారు. ఎంతో సాధించాల్సి ఉంటుంది ఫెయిల్ అయితే వెంటనే ఇన్స్టెంట్ మరియు సప్లమెంటరీ పరీక్షలు ఉంటాయన్నారు. లేదా ఏదైనా వ్యాపారం చేసుకుని జీవితాన్ని కొనసాగించాలన్నారు. ఈ ప్రపంచాన్ని చూడాలి, జీవితం అనుభవించాలన్నారు. అంతే కానీ అర్థంతరంగా జీవితమూ సాలించవద్దన్నారు. మీ చుట్టు ప్రక్కల ఎంతోమంది చదువుకున్న ఫెయిల్ అయి ఏం చేస్తున్నారో చూడాలి ఒంటరిగా ఉండకూడదన్నారు. మీ గూర్చి మీ పిల్లల గూర్చి ఆలోచించాలి పిల్లలకు ఈ సమయంలోనే మీరు ధైర్యం చెప్పాలి. అండగా నిలబడాలన్నారు. వారిని నిలుపుకోవాలన్నారు. చేయి జారితే మీకు మీ పిల్లలు దూరమైపోతారన్నారు. మానసికంగా, ఏమైనా ఒత్తిడిలు ఉన్నట్లయితే మీ పిల్లలను డాక్టర్ ప్రీతి స్వరూప్ సైకియాట్రిస్ట్ జిల్లా ఆసుపత్రి భువనగిరిలో ఉంటారన్నారు. వారిని సంప్రదించి మీ సమస్యలకు పరిష్కారము చూసుకోండి లేదా టోల్ ఫ్రీ నెంబర్ 14416కు ఫోన్ చేసినట్లయితే మీ సమస్యలకు పరిష్కారము దొరుకుతుందన్నారు.

అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలి

- మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి

నవతెలంగాణ-చౌటుప్పల్



తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలని మునుగోడు మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి తెలిపారు. సోమవారం చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని బీఆర్ఎస్‌పార్టీ కార్యాలయంలో ఆ పార్టీ ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా భువనగిరి పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి క్యామ మల్లేశంతో కలిసి ఆయన మాట్లాడారు. ప్రతి కార్యకర్త అంకితభావంతో పనిచేసి భువనగిరి పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి క్యామ మల్లేశం కారు గుర్తుకు ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. ఈ సమావేశంలో సింగిల్‌విండో చైర్మన్ చింతల దామోదర్‌రెడ్డి, ఆ పార్టీ మండల అధ్యక్షులు గిరికటి నిరంజన్‌గౌడ్, నాయకులు పెద్దిటి బుచ్చిరెడ్డి, ఢిల్లీ మాధవరెడ్డి, కొత్త పర్వతాలు, గుండెబోయిన వెంకటేశం, అల్మాసిపేట కృష్ణ, చిన్నం బాలరాజు, యాట యోగానందం, వెల్మర్తి యాదగిరి, ఉడుగు మల్లేశంగౌడ్, సుర్కంటి రాంరెడ్డి, దుబ్బాక ఆకాశ్‌రెడ్డి, చెవగోని మహేశ్‌గౌడ్, గంగదేవి రమేశ్, దోర్నాల నరేశ్, శివ పాల్గొన్నారు.

ప్రజా సమస్యలపై పోరాడే అభ్యర్థిని గెలిపించండి

- సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు పైళ్ళ ఆశయ్య

నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్



నిరంతరం ప్రజా సమస్యలపై పోరాడే సీపీఐ(ఎం) అభ్యర్థి జహంగీర్‌ని గెలిపించాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు పైళ్ళ ఆశయ్య అన్నారు. సోమవారం మండల పరిధిలోని నేలపట్ల, కుంట్లగూడెం గ్రామాలలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ఆయన మాట్లాడారు. విద్యార్థి, యువజన ఉద్యమాలు నిర్వహించి అంచలంచెలుగా ఎదుగుతూ అతి చిన్న వయసులోనే యాదాద్రిభువనగిరి జిల్లా రామన్నపేట మండలం మునిపంపుల గ్రామానికి సర్పంచిగా సేవలందించి యాదాద్రిభువనగిరి జిల్లా సీపీఐ(ఎం) కార్యదర్శిగా సాగునీరు, తాగునీరు కోసం పిలాయిపల్లి కాలువ పునాది గారి కాలువ ముసి కాలుష్యంపై పాదయాత్ర నిర్వహించి నిరంతరం ప్రజా ఉద్యమాలు నిర్వహిస్తున్న ఎండి జాంగీర్ ను అత్యధిక మెజార్టీతో భువనగిరి పార్లమెంటులో గెలిపించాలని ఆశయ్య ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు బూరుగు కృష్ణారెడ్డి మండల కార్యదర్శి గంగాదేవి సైదులు స్థానిక ఎంపీటీసీ తడక పారిజాతమోహన్ నేలపట్ల కార్యదర్శి వెలమల్ల సంజీవ, బుట్టి కృష్ణ, బాలరాజు, కుంట్లగూడెం నాయకులు జంగిలి కృష్ణ, కంచర్ల రాజు పాల్గొన్నారు.

మతోన్మాదుల దాడిని ఖండించండి

- సమూహ యాదాద్రి భువనగిరి కన్వీనర్ శేక్ హమీద్ పాష

నవతెలంగాణ-భువనగిరి

వరంగల్‌లోని కాకతీయ యూనివర్సిటీలో "లౌకిక విలువలు-సాహిత్యం" అనే అంశంపై "సమూహ సెక్యులర్ రైటర్స్ ఫోరమ్" ఈ నెల 28న ఆదివారం నిర్వహించిన రాష్ట్ర స్థాయి సదస్సులోకి ఏబీవీపీ, ఇతర సంఘ్ పరివార్ శక్తులు జొరబడి దాడి చేయడాన్ని సమూహ యాదాద్రి భువనగిరి కన్వీనర్ శేక్ హమీద్ పాష, సభ్యులు జి.శ్రీనివాసాచారి, సమూహ రాష్ట్ర బాధ్యుడు ఎస్ మల్లారెడ్డి. కవులు రచయితలు కళాకారులు సోమవారం ఒక ప్రకటనలో తీవ్ర నిరసన వ్యక్తం చేస్తూ ఖండిచారు. నిన్న కాకతీయ యూనివర్సిటీలో జరుగుతున్న "లౌకిక విలువలు-సాహిత్యం"అనే అంశంపై జరుగుతున్న రాష్ట్ర స్థాయి సదస్సులోకి ఎబివిపి, ఇతర సంఘ్ పరివార్ శక్తులు అక్రమంగా జొరబడి, తాగి వచ్చి, పరుష పదజాలంతో దూషిస్తూ, పోలీసుల సాక్షిగానే ఫ్లెక్సీలు చింపి వేస్తూ, కుర్చీలు చిందరవందర చేస్తూ నానా భీభత్సం సృష్టించారన్నారు. సమావేశం ముగిసి హాలు బయటకు వచ్చిన తర్వాత పోలీసుల సాక్షిగానే డా.పసునూరి రవీందర్, నరేష్ కుమార్ సూఫీ, మెర్సీమార్గరెట్, ప్రొ.కాత్యాయని విద్మహేలు ఇతరులపై దాడికి ప్రయత్నించడం జరిగిందన్నారు. ఈ చర్యలను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు.

మేడే జయప్రదం కోరుతూ పోస్టర్ విడుదల

నవతెలంగాణ-ఆలేరుటౌన్



138వ ప్రపంచ కార్మిక దినోత్సవం మేడే జరుపుకోవాలని కోరుతూ కొలనుపాక గ్రామంలో సోమవారం శక్తి హమాలీ అండ్ మిల్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఐఎఫ్‌టియు జిల్లా అధ్యక్షులు గడ్డం నాగరాజు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో హమాలీ యూనియన్ అధ్యక్షులు గుండె బాల నరసయ్య, నమిలే జహంగీర్, గుండె రమేష్, నమిలే భాస్కర్, మద్దూరు బాలరాజు, పైసా నర్సింలు ,తారాల చింటూ, జయంత్ పాల్గొన్నారు. మేడే విజయవంతం కొరకు గ్రామ గ్రామాన వాడవాడలో జెండా ఆవిష్కరించాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చెక్క వెంకటేష్ అన్నారు. ఆలేరు మండల హమాలీ యూనియన్ ముఖ్యనాయకులు సోమవారం పోస్టర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కోరుటూరి శ్రీనివాసు ఉప్పలయ్య, పల్లె వెంకటయ్య,చంద్రయ్య, బీరయ్య, వెంకటేశు, జాంగిర్, సంపతు, విజయ, బి ఉప్పలయ్య పాల్గొన్నారు.

కాంగ్రెస్ ఇంటింటి ప్రచారం

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు పట్టణంలో సోమవారం 182 పోలింగ్ బూత్ పరిధిలోని మెయిన్ రోడ్డు షాపులలో కాంగ్రెస్ కార్యకర్తలు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. భువనగిరి పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ ప్రచార కార్యక్రమంలో తల్లపల్లి మహేష్, కాసుల భాస్కర్, బరిగే శ్రీనివాస్, ముక్క వికాస్, పవన్ తదితరులు పాల్గొన్నారు.

నేడు బీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం

నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్

బీఆర్ఎస్ చౌటుప్పల్ మండల ముఖ్య కార్యకర్తల సమావేశం నేడు మధ్యాహ్నం 2 గంటలకు దామెర బాలాజీ గార్డెన్స్‌లో పార్లమెంట్ ఎన్నికల సమావేశం ఏర్పాటు చేయడం జరుగుతుందని సోమవారం బీఆర్ఎస్ మండల అధ్యక్షులు నిరంజన్ గౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమానికి మాజీ మంత్రి ఎమ్మెల్యే గుంతకండ్ల జగదీష్‌రెడ్డి మునుగోడు మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి, భువనగిరి పార్లమెంట్ బిఆర్ఎస్ అభ్యర్థి క్యామ మల్లేష్ హాజరువుతున్నారని తెలిపారు.

సీఎం రిలీఫ్‌ఫండ్ చెక్కు పంపిణీ

నవతెలంగాణ-చౌటుప్పల్



చౌటుప్పల్ మున్సిపల్ పరిధిలోని తాళ్లసింగారం గ్రామంలోని 2వ వార్డుకు చెందిన మండారి నాగేశ్‌కు మంజూరైన రూ.60వేల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును సోమవారం మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు అందజేశారు. ఈ కార్యక్రమంలో బ్లాక్, మున్సిపల్ కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు ఆకుల ఇంద్రసేనారెడ్డి, సుర్వి నర్సింహాగౌడ్, నాయకులు కాసర్ల శ్రీనివాస్‌రెడ్డి, బొబ్బిళ్ల మురళి, ఆవుల యేసు, ఊదరి యాదయ్య, ఎజాస్ పాల్గొన్నారు.

గుత్తా ఇంటిముందు అభిమానుల సంబరాలు

నవతెలంగాణ-నల్లగొండటౌన్



గుత్తా వెంకట్ రెడ్డి మెమోరియల్ ట్రస్ట్ చైర్మెన్ గుత్తా అమిత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరి కండువా కప్పుకున్న సందర్భంగా గుత్తా అభిమానులు, కార్యకర్తలు నల్గొండ క్యాంపు కార్యాలయంవద్ద సోమవారం బాణాసంచా కాల్చి, స్వీట్స్ తినిపించుకుంటూ సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు అయితగాని స్వామి గౌడ్,యామ దయాకర్, నాగులవంచ వెంకటేశ్వర్ రావ్, శ్రీరామ దాసు హరి కృష్ణ, కంచరకుంట్ల గోపాల్ రెడ్డి,చిల్కరాజు శ్రీనివాస్ మైనారిటీ లీడర్ హన్ను, దుబ్బ అశోక్ సుందర్,ఏరోళ్ల సంజీవ,పసల శౌరయ్య బకరం వెంకన్న, చెనగాని యాదగిరి, నాంపల్లి శ్రీనివాస్,బొంత శ్రీనివాస్, రెగట్టే సైదులు,ఓరుగంటి ఐలయ్య, తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఓసీటీఎల్ కార్మికుడు జానీమియా మృతి

నవతెలంగాణ-నార్కట్‌పల్లి



రోడ్డు ప్రమాదంలో ఓసీటీఎల్ కంపెనీలో స్టోర్ కీపర్ గా పనిచేస్తున్న కార్మికుడు మృతిచెందిన సంఘటన సోమవారం జరిగింది. ఎస్సై ఎస్.అంతిరెడ్డి తెలిపిన వివరాల ప్రకారం... మండలంలోని ఎల్లారెడ్డిగూడెంకు చెందిన కార్మికుడు ఎండి జానీ మియ్యా ఏపీ లింగోటం రోడ్డు నుంచి ఓసీటీఎల్ కు ద్విచక్ర వాహనంపై వస్తున్నాడు. సూర్యాపేట నుండి హైదరాబాద్ వైపు వెళ్తున్న కారు ఢీకొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం నల్లగొండ ప్రభుత్వాస్పత్రికి తరలించారు. మృతుని కుటుంబ సభ్యులు తో ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

చతుర్వర్ణ వ్యవస్థ పాలనను అడ్డుకుందాం

- బీసీల కుల గణనను వ్యతిరేకిస్తున్న బీజేపీని తిరస్కరిద్దాం
- సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు

నవతెలంగాణ-భువనగిరి



రాజ్యాంగాన్ని మార్చాలని, చతుర్వర్ణ వ్యవస్థ పాలనను తీసుకురావాలని చూస్తున్న బీజేపీని మోడీ విధానాలను తిరస్కరిద్దామని సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు ప్రజలకు విజ్ఞప్తి చేశారు. సోమవారం భువనగిరి స్థానిక సుందరయ్య భవన్లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వ మోడీ ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా నికరంగా పోరాడేది కమ్యూనిస్టు పార్టీలేనని తెలిపారు. భువనగిరిలో సీపీఐ(ఎం) సుత్తే కొడవలి నక్షత్రం గుర్తుపై ఓటు వేసి ఎండి జహంగీర్‌ను గెలిపించాలని కోరారు. మోడీ దేశంలో 400 సీట్లు అంటూ మైండ్ గేమ్ ఆడినా ఈ దేశంలో మోడీ కాలం చెల్లని పరిస్థితులు దాపురించాయన్నారు. దేశానికి ప్రమాదకరమైన విధానాలు అవలంబిస్తున్న మోడీ రాజ్యాంగాన్ని, కుట్రలు చేస్తున్నారని తెలిపారు. ప్రస్తుతం రాజ్యాంగాన్ని కాపాడే కర్తవ్యం దేశ ప్రజల ముందు ఉందన్నారు. భువనగిరి పార్లమెంటు పరిధిలో మొదటి పార్లమెంట్ ఎన్నికలలో దేశ ప్రధాని జవహర్లాల్ నెహ్రూ కంటే స్థానికంగా కమ్యూనిస్టు పార్టీపై నిలబడ్డ రావినారాయణరెడ్డి అత్యధిక ఓట్లు సాధించారని తెలిపారు. తెలంగాణ సాయుధ విప్లవ రైతాంగ పోరాటం ఈ ప్రాంతంలోనే ప్రారంభమైందని గుర్తు చేశారు. రావి నారాయణరెడ్డి ఆరుట్ల కమలాదేవి ఆరుట్ల రామచంద్రారెడ్డి చాకలి ఐలమ్మ పుట్టిన నేలయని తెలిపారు. విసునూరు దేశముఖ్ లమీద, దొరల మీద పోరాటం చేసి విముక్తి పోరాటాలలో విజయం సాధించిన ప్రాంతం అన్నారు. ఈ ఎన్నికల్లో పార్టీలు మారుతున్న పులసవాదులకు బుద్ధి చెప్పాలన్నారు. పదవీకాంక్షపరులను ఓడించి ప్రజాసేవకు అంకితమైన ఎండి జహంగీర్‌ను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలను నెరవేరాలంటే, రానున్న కాలంలో మరిన్ని సమరశీల పోరాటాలు నిర్వహించాలంటే కమ్యూనిస్టుల బలం పెరగాలన్నారు. సీపీఐ(ఎం)కు ఓటు వేయడం ద్వారానే సాధ్యమవుతుందని తెలిపారు. మేధావులు, ప్రజాతంత్ర వాదులు, వామపక్షవాదులు, సీపీఐ(ఎం) ఎండి జహంగీర్ అభ్యర్థిత్వాన్ని బలపరిచి ఓట్లు వేయించే విధంగా కృషి చేయాలన్నారు. మిగిలిన స్థానాల్లో ఇండియా బ్లాక్‌లో భాగస్వామ్యం అయిన కాంగ్రెస్‌ను గెలిపించాల్సిందిగా కోరారు.

దేశంలో బీజేపీ గెలవడం అసాధ్యం: పాలడుగు భాస్కర్

ఈ దేశంలో బీజేపీ గెలవడం అసాధ్యమని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పాలడుగు భాస్కర్ తెలిపారు. బీజేపీని ఓడించడానికి ఇండియా కూటమిని గెలిపించడానికి సీపీఐ(ఎం) కృషి చేస్తుందన్నారు. భువనగిరిలో పోటీ నుండి సీపీఐ(ఎం) ఉపసంహరించుకుందని సోషల్ మీడియాలో వచ్చిన వార్తలన్నీ అవాస్తవాలని తెలిపారు. పోరాట చరిత్ర కలిగిన భువనగిరిలో సీపీఐ(ఎం) పోటీలో ఉంటుందన్నారు. సీపీఐ(ఎం) అభ్యర్థి ఎండి జహంగీర్‌ను గెలిపించాలన్నారు. బీజేపీ ఎస్సీ, ఎస్టీ, బీసీలకు రిజర్వేషన్లు దక్కకుండా చేస్తున్నారని తెలిపారు. స్వామినాథ కమిటీ సిఫారసులు అమలు చేయకుండా అవార్డులు మాత్రం ఇవ్వడం ఎంతవరకు సబబు అని ప్రశ్నించారు. ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేయడానికి బడ్జెట్ తగ్గించిందన్నారు. ఓటర్లు ప్రజలు సీపీఐ(ఎం) ప్రచారాన్ని ఆదరించి స్వాగతం పలుకుతున్నారని తెలిపారు. ఈ విలేకరుల సమావేశంలో సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నరసింహ, జె వెంకటేష్, బట్టుపల్లి అనురాధ, రాష్ట్ర నాయకురాలు ఆశాలత, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు దాసరి పాండు, జిల్లా కమిటీ సభ్యులు దయ్యాల నరసింహ పాల్గొన్నారు.

దేశంలో, రాష్ట్రంలో కాంగ్రెస్ తోనే అభివృద్ధి సాధ్యం

- ఎంపీ అభ్యర్థి రఘువీర్‌రెడ్డి

నవతెలంగాణ-మాడుగులపల్లి



దేశంలో, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీతో అభివృద్ధి సాధ్యమని కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి కుందూరు రఘువీర్‌రెడ్డి అన్నారు. నల్గొండ పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా మాడుగులపల్లి మండల కేంద్రంలో మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన రోడుషోలో నాగార్జునసాగర్ శాసనసభ్యులు కుందూరు జయవీర్‌రెడ్డితో కలిసి మాట్లాడారు. నల్గొండ జిల్లా అంటేనే కాంగ్రెస్ పార్టీ కిల్లా అనే పేరుని మరోసారి మీరు ఇచ్చే అత్యధిక మెజారిటీతో రుజువు చేయాల్సిన బాధ్యత ప్రతిఒక్క కాంగ్రెస్ పార్టీ కార్యకర్త మీద ఉందదన్నారు. మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన అతి తక్కువ సమయంలో హామీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలలో ఐదు హామీలను అమలు చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీదని అమలు అవుతున్న సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరికి తెలియజేయాలన్నారు. పదేళ్ల అధికారంలో ఉండి ఏం చేయలేని బీఆర్ఎస్ నాయకులు ప్రగల్భాలు పలుకుతున్నారని మండిపడ్డారు.మతోన్మాద బీజేపీకి ఓటు వేసినా ఫలితం లేదని, దేశంలో రాష్ట్రంలో బీజేపీ పార్టీని బొంద పెట్టే సమయం ఆసన్నమైందన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ పుల్లెంల సైదులు,పిసిసి జనరల్ సెక్రెటరీ కొండేటి మల్లయ్య, డీసీసీబీ జిల్లా అధ్యక్షులు శంకర్ నాయక్, మిర్యాలగూడ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తమ్మడ బోయిన అర్జున్,నల్లగొండ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి,మండల అధ్యక్షులు గడ్డం వేణుగోపాల్ రెడ్డి,కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

రాజ్యాంగాన్ని వ్యతిరేకించే పార్టీలను ఓడించండి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండ శ్రీశైలం

నవతెలంగాణ-చండూరు



భారత రాజ్యాంగాన్ని వ్యతిరేకించి, నిర్వీర్యం చేసే పార్టీలనుఓడించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండ శ్రీశైలం అన్నారు. చండూరు మండల పరిధిలోనిబోడంగి పర్తి గ్రామంలోభువనగిరి పార్లమెంటు అభ్యర్థిఎండి.జహంగీర్ గెలుపు కోసంఇంటింటికి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వంజీఎస్టీ పేరా ప్రజలపై అధిక పన్నులుమోపిందని, ధరలు పెంచి ప్రజల నడ్డి విరిచిందన్నారు. పెట్టుబడిదారులకు దేశ సంపద దోచి పెట్టినమోడీ ప్రభుత్వాన్ని గద్దె దించాలన్నారు. ఈ పార్లమెంటు ఎన్నికల్లో భువనగిరి సీపీఐ(ఎం) అభ్యర్థి ఎండి.జహంగీర్ పేద ప్రజల పక్షాన నికరంగా పోరాడే నాయకుడని, ఆయనున్న అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల సహాయ కార్యదర్శిజెర్రిపోతుల ధనంజయ గౌడ్,బోడంగి పర్తి గ్రామ శాఖ కార్యదర్శిగౌసియా బేగం,కొత్తపల్లి నరసింహ, రాములమ్మ యాదమ్మ ముత్యాలు, శ్రీను పాల్గొన్నారు.

సీపీఐ(ఎం) ఎంపీ అభ్యర్థి ఎండి.జహంగీర్ పర్యటన వివరాలు

నేడు నకిరేకల్ మండలంలోని కడపర్తి 7:00గంటలకు ఓగోడు8గంటలకు, నోముల8:30గంటలకు ,నకిరేకల్‌టౌన్ 10గంటలకు ,మంగళపల్లి 11.15గంటలకు,సాయంత్రం కేతెపల్లి మండలంలోని కొప్పోలు గ్రామంలో4గంటలకు, తుంగతుర్తిలో 5గంటలకు , కేతెపల్లిలో 6గంటలకు,బొప్పారం రాత్రి 7గంటలకు పర్యటన ఉంటుంది.

రూట్ ఇన్‌చార్జిగా కల్లూరి మల్లేశం
ఫోన్ నెం: 9912438221

నేడు సీపీఐ(ఎం)అభ్యర్థి జహంగీర్ పర్యటన

కేతపల్లి : నేడు మండలంలోని కొప్పోలు, తుంగతుర్తి ,కేతేపల్లి ,బొప్పారం గ్రామాల్లో భువనగిరి పార్లమెంటు సీపీఐ(ఎం) అభ్యర్థి ఎండి. జహంగీర్ పర్యటించనున్నారని ఆ పార్టీ మండల కార్యదర్శి చింతపల్లి లూర్దు మారయ్య సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలోని వివిధ గ్రామాల నుంచి కార్యకర్తలు ,నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని జహంగీర్ పర్యటన విజయవంతం చేయాలని కోరారు.

కృష్ణయ్య మృతి బాధాకరం

నవతెలంగాణ-కొండమల్లేపల్లి

గుమ్మడవెల్లి గ్రామానికి చెందిన బూరుగు కృష్ణయ్య మృతి బాధాకరమని దేవరకొండ మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నరసింహ అన్నారు. ఆదివారం రాత్రి కృష్ణయ్య గుండెపోటుతో మృతి చెందడంతో విషయం తెలుసుకున్న మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నరసింహ సోమవారం కృష్ణయ్య మృతదేహానికి పూలమాలవసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కృష్ణయ్య మృతి ఎంతో బాధాకరమని వారన్నారు. వీరి వెంట కొండమల్లేపల్లి వైస్ ఎంపీపీ కాసర్ల వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఉట్కూరు వేమన్ రెడ్డి, గుమ్మడవెల్లి మాజీ ఎంపిటిసి బొడ్డుపల్లి సైదులు, మాజీ సర్పంచ్ పంగ మల్లయ్య, బోడ యాదయ్య, ఆదిరాల రాము, పంగ యాదయ్య, తదితర గ్రామస్తులు పాల్గొన్నారు.

పారా మిలిటరీ బలగాల కవాతు

నవతెలంగాణ-తిరుమలగిరి



మే 13న జరిగే పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా సమ స్యాత్మక గ్రామాల్లో ఎలాంటి అల జడులు జరగకుండా ఓటరు తమ ఓటు హక్కును నిర్భ యంగా వినియోగించుకోవాలనే ఉద్దేశంతో తిరుమలగిరి మండల ంలోని తాటిపాముల, మామిడాల, జలాలపురం, వెలిశాల గ్రామాలలో నాగారం సీఐ రఘువీర్‌రెడ్డి, తిరుమలగిరి ఎస్సై సత్యనారాయణ ఆధ్వర్యంలో పోలీసుల కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా నాగారం సీఐ రఘువీర్‌రెడ్డి మాట్లాడుతూ వచ్చేనెల 13న జరగనున్న పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా గ్రామాలలో ఘర్షణలు, అలజడులు జరగకుండా ఓటర్లు తమ ఓటుహక్కును నిర్భయంగా వినియోగించుకోవాలనే ఉద్దేశంతో ముందు జాగ్రత్త చర్యగా పారా మిలిటరీ బలగాలచే కవాత్ నిర్వహిస్తున్నామని తెలిపారు.

సోలార్ పవర్ ప్లాంట్ ఏర్పాటుకు స్థల పరిశీలన

నవతెలంగాణ-కోదాడరూరల్



అనంతగిరి మండల పరిధిలోని శాంతినగర్‌లో రహ దారి పక్కన గల ప్రభుత్వ భూమిలో సోలార్ పవర్ ప్లాంట్ ఏర్పాటుకు అడిషనల్ కలెక్టర్ ప్రియాంక స్థలాన్ని సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా శాంతినగర్‌లో రహదారి పక్కన సుమారు నాలుగెకరాల ప్రభుత్వభూమిని పిరిశీలించారు. కోదాడ నియోజకవర్గానికి శాంతినగర్ గ్రామాన్ని ఎంపిక చేశారు.ఈ మేరకు ప్రతిపాదనల నివేదికలు పై అధికారులకు పంపుతున్నట్లు తెలిపారు. ప్రభుత్వ అనుమతులతో సోలార్‌ప్లాంట్ నిర్మాణపనులు ప్రారంభమవుతాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆర్డీఓ సూర్యనారాయణ, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రత్యామ్నాయ రాజకీయాల కోసం టీజేఎస్ ఆవిర్భావం

నవతెలంగాణ-నల్లగొండటౌన్

తెలంగాణలో ప్రత్యమ్నయ రాజకీయాల కోసం తెలంగాణ జన సమితి 29 ఏప్రిల్ 20 18 న ఆవిర్భవించిదని తెలంగాణ రాష్ట్ర సమితి జిల్లా అధ్యక్షులు పన్నాల గోపాల్ రెడ్డి అన్నారు. సోమవారం జిల్లా కార్యాల యంలో తెలంగాణ జన సమితి పార్టీ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా జెండా ఆవిష్కరించి మాట్లాడుతూ ఆరేండ్ల నుండి ప్రజల పక్షాన నిలబడి ప్రజల సమస్యల పరిష్కారం కోసం అనేక రూపాల్లో ఉద్యమం చేశామన్నారు. నిరుద్యోగుల సమస్యలపై ఉద్యమిస్తూ, రైతుల సమస్యలు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించుట, ధరణిలోని లోపాలను సవరించుటకు, ప్రభుత్వం బలవంతపు భూసేకరణకు వ్యతిరేకంగా ఉద్యమాలు చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గుండెబోయిన నాగేశ్వరరావు యాదవ్, జిల్లా కార్యదర్శి క్రాంతి కుమార్, జిల్లా నాయకులు కట్ల జగనాదం, కర్నే కంటి కిరణ్, విద్యార్థి జన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధీరావత్ వీర నాయక్, పగిలి అంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ(ఎం) అభ్యర్థి జహంగీర్‌ను గెలిపించాలని ప్రచారం

నవతెలంగాణ-శాలిగౌరారం



మండల కేంద్రంలో సీపీఐ(ఎం) ఎంపీ అభ్యర్థి ఎండి జహంగీర్‌ను గెలిపించాలని కోరుతూ మండలంలో వల్లాల అడ్లూరు ఊట్కూరు శాలిగౌరారం గ్రామాల్లో ప్రచారం ఆ పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు లెల్లెల బాలకృష్ణ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుద్యోగులకు ఆశ కల్పించి పదేండ్లు మోసగించిన బీజేపీనిచిత్తుగా ఓడించాలన్నారు. నిరుద్యోగ సమస్య రూపు మార్చాలంటే పోరాడే ఎర్రజెండా అభ్యర్థి ఎండి జహంగీర్ ని గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి చలకాని మల్లయ్య మండల నాయకులు మక్కా బుచ్చి రాములు కల్లూరి లింగయ్యతెలుకుంట్ల జగన్ కల్లూరి చంద్రు తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ(ఎం) ఎన్నికల ప్రచారరథం ప్రారంభం

- ప్రచార రథాన్ని ప్రారంభించిన రాష్ట్ర కమిటీ సభ్యులు నారి ఐలయ్య

నవతెలంగాణ-వలిగొండరూరల్



భువనగిరి పార్లమెంటు నియోజకవర్గం సీపీఐ(ఎం) అభ్యర్థి ఎండి జహంగీర్ ఎన్నికల ప్రచార వాహనాన్ని సోమవారం పొద్దుటూరు గ్రామంలో సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు నారి ఐలయ్య జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ పార్లమెంట్ ఎన్నికల్లో నిరంతరం ప్రజల కోసం పోరాడుతున్న సీపీఐ(ఎం)) ఎంపీ అభ్యర్థి జహంగీర్ సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ ప్రచార వాహనం పొద్దుటూరులో ప్రారంభమై ఎదుల్లగూడెం, టేకుల సోమారం, రెడ్ల రేపాక, దాసిరెడ్డిగూడం, వలిగొండ, నాగారం, నెమలి కాలువ, గోర్నేపల్లి, జాలుకాలువ గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాటూరి బాలరాజు, జిల్లా కమిటీ సభ్యులు మద్దెల రాజయ్య,మండల కార్యదర్శి సిర్పంగి స్వామి, మండలకార్యదర్శివర్గ సభ్యులు తుర్కపల్లి సురేందర్, కల్కురి రామచందర్,కూర శ్రీనివాస్,మండల కమిటి సభ్యులు మాజీ సర్పంచ్ ఏలే కృష్ణ, కవిడే సురేష్,వలిగొండ పట్టణ కార్యదర్శి గర్దాసు నరసింహ,సింగిల్ విండో మాజీ డైరెక్టర్ పలుసం బాలయ్య,శాఖ కార్యదర్శి పలుసం లింగం, పిఎస్ఎం జిల్లా అధ్యక్ష-కార్యదర్శులు గంటేపాక శివ,ఈర్లపల్లి ముత్యాలు,నాయకులు వేముల నాగరాజు, ఆకుల రాజు, పరమేష్, వేముల జ్యోతి బస్, నాయకులు గడ్డం సుదర్శన్, పెద్దబోయిన శివశంకర్ పాల్గొన్నారు.

ఇండియా కూటమి అధికారంలోకి రావడం ఖాయం



- పున్నా కైలాస్ నేత

నవతెలంగాణ-మిర్యాలగూడ

దేశ వ్యాప్తంగా ఇండియా కూటమి అధికారంలోకి వస్తుందని టిపిసిసి ప్రధాన కార్యదర్శి పున్నా కైలాస్ నేత అన్నారు. పట్టణం లోని కాంగ్రెస్ కార్యాలయం లో సోమవారం విలేకరులతో మాట్లాడుతూ మోదీ ప్రభుత్వాన్ని ప్రజలు విశ్వసించడం లేదని అన్నారు. పదేళ్ల మోడీ ప్రభుత్వంలో నిత్యవసర ధరలు పెరిగిపోయాయని సామాన్యులు బతకలేని పరిస్థితి నెలకొందని వాపోయారు. బడుగు బలహీన వర్గాలకు మోడీ తీరని అన్యాయం చేశాడని ఆరోపించారు. నల్గొండ పార్లమెంటులో కుందూరు రఘువీర్ రెడ్డి గెలుపు తథ్యమని అన్నారు. రాష్ట్రం లో కాంగ్రెస్ అధికారంలోకి రాగనే ఇచ్చిన హామిలను నేరవేర్చిందని పేర్కొన్నారు .రాష్ట్రం లో అన్ని వర్గాల ప్రజలు కాంగ్రెస్ వైపు ఉన్నారని తెలిపారు. కాంగ్రెస్ అధిష్టానం ప్రకటించిన ఐదు గ్యారంటీలు ప్రజలకు అందే విధంగా ఉన్నాయని చెప్పారు.పార్లమెంట్ నియోజకవర్గం లో కార్యకర్తలు సమిష్టిగా పని చేసి రఘువీర్ గెలుపుకు కృషి చేయాలని కోరారు. కెసీఆర్ అనాలోచిత నిర్ణయాల వలన రాష్ట్రం లో కరువు ఏర్పాడిందని అన్నారు. గత పది ఏళ్ళ లో బీఆర్ఎస్ ప్రభుత్వం అవినీతి అక్రమాలకు పాల్పడ్డారని ఆరోపించారు. ఈ సమావేశంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తరికొప్పుల సైదులు, యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు ఇమ్రాన్ , జెల్లా వెంకటేశ్వర్లు ,పాషా తదితరులు పాల్గొన్నారు .

ఎన్నికలు స్వేచ్ఛగా నిర్వహించేందుకు అభ్యర్థులు సహకరించాలి

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

నల్గొండ పార్లమెంటు ఎన్నికలను స్వేచ్ఛగా, శాంతియుతవతావరణంలో నిర్వహించేందుకు లోక సభ ఎన్నికలలో పోటీలో ఉన్న అభ్యర్థులందరూ సహకరించాలని జిల్లా ఎన్నికల సాధారణ పరిశీలకులు,సీనియర్ ఐఏఎస్ అధికారి మనోజ్ కుమార్ మాణిక్ రావు సూర్యవంశి కోరారు. సోమవారం నామినేషన్ల ఉపసంహరణ అనంతరం పోటీలో ఉన్న అభ్యర్థులతో ఆయన జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని రిటర్నింగ్ అధికారి చాంబర్లో సమావేశమయ్యారు. నల్గొండ జిల్లాలో ఎన్నికల ప్రవర్తనా నియమావళి బాగా అమలు చేస్తున్నారని, లోక సభ ఎన్నికలలో పోటీల్లో ఉన్న అభ్యర్థులు సైతం ఎన్నికల ప్రవర్తనా నియమావళిని, నియమ నిబంధనలను తు.చ తప్పక పాటిస్తూ ఎన్నికల సంఘానికి సహకరించాలని కోరారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ఎవరైనా ఉల్లంఘించినట్లు తమ దృష్టికి తీసుకువస్తే తగు చర్య తీసుకుంటామని హెచ్చరించారు. జిల్లాలో లోకసభ ఎన్నికలు శాంతి యుతంగా, నిష్పక్షపాతంగా, స్వేచ్ఛాయుత వాతావరణంలో నిర్వహించేందుకు ఎక్కువ మంది ఓటర్లు పోలింగ్ కేంద్రాలకు వచ్చి ఓటు వేసేలా సహకరించాలని కోరారు. జిల్లా కలెక్టర్, నల్గొండ పార్లమెంటు నియోజకవర్గం రిటర్నింగ్ అధికారి దాసరి హరిచందన మాట్లాడుతూ లోక సభ ఎన్నికలలో భాగంగా నల్గొండ పార్లమెంట్ స్థానానికి మొత్తం 31 మంది అభ్యర్థులు పోటీలో ఉండగా, సోమవారం 9 మంది అభ్యర్థులు వారి నామినేషన్లను ఉపసంహరించుకున్నారని, 22 మంది పోటీలో ఉండగా, వారికి గుర్తులు సైతం కేటాయించినట్లు తెలిపారు. అభ్యర్థులు నామినేషన్ వేసిన రోజు నుండి వారి ఎన్నికల ఖర్చులను నమోదు చేయడం జరుగుతుందని అభ్యర్థులు పూర్తిగా ఖర్చులకు సంబంధించిన అంశాలను అవగాహన కలిగి ఉండాలని కోరారు. అదేవిధంగా అభ్యర్థుల ఎన్నికల ఏజెంట్లను సైతం నియమించడం జరుగుతుందని వారందరికీ గుర్తింపు కార్డులు ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్ నల్గొండ పార్లమెంటు నియోజకవర్గం డిప్యూటీఆర్ఓ, స్పెషల్ కలెక్టర్ నటరాజ్ తదితరులు హాజరయ్యారు.

ప్రజాస్వామ్య పరిరక్షణ కే సిపిఐ కాంగ్రెస్‌కు మద్దతు

- సీపీఐ నల్గొండ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం

నవతెలంగాణ-చండూరు



గత పది సంవత్సరాల పరిపాలనలో ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలను పార్లమెంట్ ఎన్నికల్లో చిత్తు చిత్తుగా ఓడించాలని, ఇండియా కూటమిలో భాగంగా భువనగిరి కాంగ్రెస్ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించుకోవాలని సీపీఐ నల్గొండ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం పిలుపునిచ్చారు. సోమవారం చండూరు మండల కేంద్రంలోని సిపిఐ కార్యాలయంలో నిర్వహించిన మండల కార్యవర్గ సభ్యుల సమావేశానికి నెల్లికంటి సత్యం ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ మూడవసారి కేంద్రంలో బిజెపి అధికారంలోకి వస్తే దేశ రక్షణకే ప్రమాదం ఏర్పడు తుం దని, రాజ్యాంగాన్ని మార్చే కుట్ర జరుగు తుందని అన్నారు. ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం ఇండియా కూటమి అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేయాలని కోరారు.పార్టీ మండల కార్యవర్గ సభ్యుడు తిప్పర్తి రాములు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో సిపిఐ జిల్లా పార్టీ కార్యవర్గ సభ్యుడు నలపరాజు రామలింగయ్య, సిపిఐ చండూరు మండల కార్యదర్శి నలపరాజు సతీష్ కుమార్, మండల పార్టీ సహాయ కార్యదర్శి పల్లె యాదయ్య,మండల కార్యవర్గ సభ్యులు జెల్లా శ్రీను, బరిగెల వెంకటేష్, దోటి వెంకన్న, సిహెచ్ ఉషయ్య, గంటా రమేష్, బండమీది వెంకన్న పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరికలు

నవతెలంగాణ-కోదాడరూరల్



కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పలు పార్టీల నుండి నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్‌లో చేరుతున్నారని పీఏసీఎస్ చైర్మెన్ ఓరుగంటి శ్రీనివాస్‌రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షులు తూమాటి వరప్రసాద్‌రెడ్డి అన్నారు. సోమవారం మండల పరిధిలోని గుడిబండ గ్రామంలో పలు పార్టీల నుండి నాయకులు కార్యకర్తలు కాంగ్రెస్‌లో చేరిన సందర్భంగా వారు మాట్లాడారు.పార్టీ విజయానికి కృషి చేసిన వారికి తప్పకుండా గుర్తింపు ఉంటుందన్నారు. రాహుల్‌గాంధీ మేనిఫెస్టోను ప్రచారం చేసి పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రఘువీర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు.కాగా పార్టీలో బుచ్చి రామయ్య,ఇసాకు, బ్రహ్మం,అప్ప కొండలు, రాంబాబు,బాబు పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు రఫీ, కురుకుంట్ల శ్రీనివాస్‌రెడ్డి, ఈర్ల నర్సింహారెడ్డి, తూమాటినాగిరెడ్డి, వెంక టేశ్వర్‌రెడ్డి, శ్రీనివాస్, ప్రసాద్‌రెడ్డి, పులిరాజారావు, సోమపంగు శ్రీను, హసన్‌అలీ పాల్గొన్నారు.

భువనగిరి గడ్డపై బీఆర్ఎస్ జెండా ఎగరవేస్తాం

నవతెలంగాణ-తుంగతుర్తి

ఎంపీ ఎన్నికల్లో భువనగిరి గడ్డపై బీఆర్ఎస్ జెండా ఎగరవేస్తామని,క్యామ మల్లేష్ గెలుపునకు కృషి చేస్తామని ఆ పార్టీ మండల అధ్యక్షులు తాటికొండ సీతయ్య అన్నారు. సోమవారం మండలపరిధిలోని సూర్యతండ, వెలుగుపల్లి, కేశవాపురం, కాశీతండా గ్రామాలలో పార్టీ అభ్యర్థి గెలుపు కోసం ప్రచారం నిర్వహించారు.ఈ మేరకు బీఆర్ఎస్‌గెలుపుతోనే అభివృద్ధి సాధ్యమన్నారు. కాంగ్రెస్ హామీలను అమలు చేయడంలో విఫలమైందని ఆరోపించారు. కాంగ్రెస్‌ను ప్రజలు నమ్మే స్థితిలో లేరన్నారు. అపార్టీ గెలుపు కోసం ప్రతిఒక్కరూ కృషి చేయాలని కోరారు.అదేవిధంగా మే 3వ తేదీన తుంగతుర్తి మండల కేంద్రంలో మాజీ శాసనసభ్యులు డాక్టర్ గాదరి కిశోర్‌కుమార్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రోడ్ షో కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ మట్టపల్లి కవిత,లకావత్ యాకునాయక్, మోహన్‌లాల్,మల్లెపాక రాములు,గుడిపాటి వీరయ్య, యాకూబ్ ,శ్రీరంగం ,వెంకన్నవీరునాయక్, గోపినాయక్ ,సైదులు, మీరాసాబ్,వెంకట్బుర్సు తదితరులు పాల్గొన్నారు.

అభ్యర్థులు ఖర్చులను జాగ్రత్తగా నిర్వహించాలి

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

పార్లమెంటు ఎన్నికల నిర్వహణలో భాగంగా అభ్యర్థులు చేసే ఖర్చు లను జాగ్రత్తగా నిర్వహించాలని కేంద్ర ఎన్నికల సంఘం ద్వారా జిల్లాకు నియమించబడిన వ్యయ పరిశీలకులు కళ్యాణ్ కుమార్ దాస్ అన్నారు. సోమవారం ఆయన నల్గొండ జిల్లా కేంద్రంలోని రోడ్లు, భవనాల అతిథి గృహంలో సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. నల్గొండ పార్లమెంటు స్థానంలో ఎన్నికల ఖర్చు, వ్యయానికి సంబంధించిన విషయాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటివరకు ఆయా పార్టీలు ఖర్చు చేసిన విషయాలు,ఎలక్ట్రానిక్ మీడియా, ప్రింట్ మీడియా, సోషల్ మీడియాలో వస్తున్న ప్రకటనల ఖర్చు వివరాలు అడిగి తెలుసుకున్నారు. అభ్యర్థుల ఖర్చుల విషయంలో ఏరోజు కారోజు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.నామినేషన్ కు ముందు అభ్యర్థులు, పార్టీలు చేసిన ఖర్చు వివరాలను ఎప్పటికప్పుడు సంబంధిత ఖాతాలో పొందుపరిచామని, నామినేషన్ తర్వాత అభ్యర్థి ఖాతాలో ఆ ఖర్చు వివరాలు నమోదు చేయడం జరుగుతుందని నోడల్ అధికారులు వివరించారు. ఈ సమావేశంలో ఎక్స్పెండిచర్ నోడల్ ఆఫీసర్ కిరణ్ కుమార్, జిల్లా ఆడిట్ ఆఫీసర్ జి. శ్రీనివాస్, ఎక్సైజ్ నోడల్ ఆఫీసర్ సతీష్, మీడియా నోడల్ అధికారి జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ కోటేశ్వరరావు, పాల్గొన్నారు.

రఘువీర్ రెడ్డి గెలుపు కోసం కృషి చేస్తాం

- మున్సిపల్ చైర్మెన్ భార్గవ్

నవతెలంగాణ-మిర్యాలగూడ

సీనియర్ కాంగ్రెస్ నాయకులు కుందూరు జానారెడ్డి కుటుంబానికి పనిచేయాలని నిర్ణయం తీసుకున్నామని, జానారెడ్డి తనయుడు నల్గొండ కాంగ్రెస్ అభ్యర్థి రఘువీర్ రెడ్డి గెలుపు కోసం బేషరతుగా కృషి చేస్తామని మిర్యాలగూడ మున్సిపల్ చైర్మెన్‌తిరునగరు భార్గవ్ ప్రకటించారు. సోమవారం మిర్యాలగూడ పట్టణంలోని వాసవి భవన్లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ మా కుటుంబమని, మాతృ సంస్థ అయిన కాంగ్రెస్ లో రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇంచార్జ్ దీపాదాస్ మున్షి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగిందన్నారు. తమ చేరికను నిలిపివేశారని, అధిష్టానం నిర్ణయానికి కట్టుబడి ఉంటామన్నారు. తాము కాంగ్రెస్ పార్టీలో ఎలాంటి డిమాండ్లు లేకుండా చేరామన్నారు. తన రాజకీయ జీవితం కాంగ్రెస్ తోనే ప్రారంభమైందని, కొన్ని కారణాలు, ఒత్తిడి వల్ల 7 సంవత్సరాల క్రితం బీఆర్ఎస్ పార్టీలోకి మారామని, తాము ఏ ఒక్కరిపై అక్రమ కేసులు పెట్టలేదని, ఎవరికీ వేధింపులకు గురి చేయలేదని స్పష్టం చేశారు. జానారెడ్డి నాయకత్వంలో పనిచేస్తామన్నారు. జరగనున్న పార్లమెంట్ ఎన్నికల్లో రఘువీర్ రెడ్డి అత్యధిక మెజార్టీతో విజయం సాధించేందుకు మా వంతు ప్రచారం చేస్తామని తెలిపారు. ఈ సమావేశంలో మాజీ మున్సిపల్ చైర్మెన్లు మెరుగు రోశయ్య, తిరునగరు నాగలక్ష్మి, భార్గవ్, డిసిసిబి డైరెక్టర్ బంటు శ్రీనివాస్, మున్సిపల్ కౌన్సిలర్లు బంటు రమేష్, ఇంద్ర గోవింద రెడ్డి, పత్తిపాటి సంజాత, నవాబ్, ఉదయ భాస్కర్, సాధిఖ ఖాదర్, ఉబ్బపల్లి వెంకమ్మ సోములు, దేవకమ్మ అయోధ్య, అమృతందుర్గా సత్యం, చీదల్ల సత్యవేణి శ్రీనివాస్, మలగం రమేష్, ఎండి అబ్దుల్ సలీం, నాయకులు కోలా వెంకన్న, ఉబ్బపల్లి మధుసూదన్ రావు, చల్ల వెంకట్ రాములు, గొంగడి సైదిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

జాతీయ స్థాయి టెన్నిస్ క్రీడలు ప్రారంభం

నవతెలంగాణ-భువనగిరి



ఈనెల 29 నుండి మే 4వరకు 14 సంవత్సరములలోపు బాల బాలికల కోసం జరుగనున్న జాతీయస్థాయి టెన్నిస్ క్రీడలు న్యూ డైమెన్షన్ టెన్నిస్ అకాడమీలో సోమవారం ప్రారంభం అయ్యాయి. భువనగిరిలో మొదటిసారి జరుగుతున్న ఈ పోటీల్లో పాల్గొనటానికి తెలుగు రాష్ట్రాల నుంచే కాక తమిళనాడు, కర్నాటక, మహారాష్ట్ర, గుజరాత్, ఢిల్లీ, ఒరిస్సా, ఉత్తర ప్రదేశ్, మొదలైన రాష్ట్రాల నుంచి 143 మంది బాల బాలికలు పాల్గొన్నారు. భువనగిరి టెన్నిస్ అకాడమీ, తెలంగాణ స్టేట్ టెన్నిస్ అకాడమీ పర్యవేక్షణలో అల్ ఇండియా టెన్నిస్ అకాడమీ నిర్వహణలో న్యూ డైమెన్షన్ టెన్నిస్ అకాడమీ సహకారంతో నిర్వహిస్తున్న ఈ టోర్నమెంట్ ను భువనగిరి టెన్నిస్ అకాడమీ ప్రెసిడెంట్ శ్రీ సద్ది వెంకట రెడ్డి గారు ప్రారంభించారు, శ్రీ సుభాష్ రెడ్డి, డి.బాలాజీ, అతహుల్ ఖాన్, ఖలీల్, పాండు, వినోద్, పరమేష్, అన్విత రెడ్డి పాల్గొన్నారు.

మేడేను జయప్రదం చేయండి

నవతెలంగాణ-చౌటుప్పల్



ప్రపంచవ్యాప్తంగా 138వ మేడే దినోత్సవాన్ని జయప్రదం చేయాలని ఎఐటీయుసీ జిల్లా ఉపాధ్యక్షులు పిల్లి శంకర్ పిలుపునిచ్చారు. సోమవారం మండలకేంద్రంలో మేడే దినోత్సవ వాల్‌పోస్టర్లు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కార్మికవర్గం అనేక పోరాటాల ద్వారా సాధించుకున్న హక్కులను కేంద్ర ప్రభుత్వం కాలరాస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండలకార్యదర్శి పల్లె శేఖర్‌రెడ్డి, పగిళ్ల మోహన్‌రెడ్డి, ఉడుత రామలింగం, బద్దుల సుధాకర్, రొండి నర్సింహా, కొండూరు వెంకటేశ్, టంగుటూరి రాములు, యాదయ్య, భాస్కర్, శ్రీను పాల్గొన్నారు.

ఎన్నికల ఖర్చులు నమోదు చేయాలి

- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టరు హనుమంతు కే జెండగే

నవతెలంగాణ-భువనగిరి

అభ్యర్థులు తమ ఎన్నికల ఖర్చును తప్పనిసరిగా నమోదు చేయాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టరు హనుమంతు కే.జెండగే తెలిపారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఎన్నికల జనరల్ అబ్జర్వర్ రాబర్ట్ సింగ్ క్షేత్రమయుమ్, ఎన్నికల వ్యయ పరిశీలకులు రాకేశ్ రంజన్, సాయన్ దేబర్మ సమక్షములో ఎన్నికల బరిలో నిలిచిన 39 అభ్యరులు, వారి ప్రతినిధులకు జిల్లా కలెక్టరు ఎన్నికల వ్యయం పైన వివరించారు. భువనగిరి పార్లమెంట్ లోని 7 అసెంబ్లీ సెగ్మెంట్లకు సంబంధించి ఎన్నికలలో రేట్ కార్డు ప్రకారం



అభ్యర్థులు తమ ఎన్నికల ఖర్చును తప్పనిసరిగా మూడు రిజిష్టర్లలో ప్రతి రోజూ వ్యయ ఖర్చులు, క్యాష్ వివరాలు, బ్యాంక్ ట్రాన్సాక్షన్స్ నమోదు చేయాలని తెలిపారు. ఎన్నికల సమయంలో మొత్తం మూడు సార్లు అభ్యర్థి లేదా అతను సూచించిన ప్రతినిధి ద్వారా ఎన్నికల ఖర్చు వివరాలు అందించాలని, ఒక వేళ అందించినట్లయితే 1951 యాక్ట్ సెక్షన్ 10-ఎ క్రింద మూడు సంవత్సరాలు పోటీ చేయడానికి అర్హత కోల్పోతారని తెలిపారు. ప్రతి ఒక్క అభ్యర్థి రూ.95 లక్షల వరకు ఖర్చు చేయవచ్చునన్నారు. ఎన్నికలు అయిన తర్వాత రిటర్నింగ్ అధికారి వద్ద ఎన్నికల ఖర్చు ఫైనల్ రీకన్సిలేషన్ చేసుకోవాలని తెలిపారు. సువిధ ద్వారా ర్యాలీలు, సమావేశాలు, సభలకు సంబంధిత అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి వద్ద నుండి అనుమతులు పొందవచ్చునని, తేదీ సమయం స్పష్టంగా తెలియచేయాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అదనపు కలెక్టరు పి.బెన్ షాలోమ్, జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టరు కె.గంగాధర్, పాల్గొన్నారు.

భువనగిరి బరిలో 39 మంది అభ్యర్థులు పోటీ

- 12 మంది అభ్యర్థులు నామినేషన్లు ఉపసంహరణ

నవతెలంగాణ-భువనగిరి

భువనగిరి పార్లమెంట్ ఎన్నికలలో వివిధ పార్టీలు స్వతంత్ర అభ్యర్థులుగా మొత్తం 39 మంది పోటీలో ఉన్నారు. ఐత రాజు బహుజన్ సమాజ్ పార్టీ, అమ్మిరెడ్డి రవికిరణ్‌రెడ్డి స్వతంత్ర, అనిల్ కుమార్ గాదెపాక స్వతంత్ర, భాష బోయిన లక్ష్మయ్య స్వతంత్ర, బొల్లారం బాలరాజు స్వతంత్ర, భూష్పాక వెంకయ్య స్వతంత్ర, చామల కిరణ్ కుమార్ రెడ్డి కాంగ్రెస్, ధరావత్ గోపీనాయక్ స్వతంత్ర, డాక్టర్ బూర నర్సయ్య గౌడ్ బీజేపీ, ఎర్ర సూర్యం విడుదలై చిరుతగిల్ కచ్చి, జంగా ఏపులిపాక సుజాత స్వతంత్ర, కదిరే కిరణ్ బహుజన రిపబ్లిక్ పార్టీ, కందాడి మైపాల్ రెడ్డి టీఆర్పి, కండె రామరాజు స్వతంత్ర, కారింగుల యాదగిరి స్వతంత్ర, కరుణాకర్ రెడ్డి నల్ల జై భారత్ నేషనల్ పార్టీ, కొంగరి లింగస్వామి ధర్మ సమాజ్ పార్టీ, కొంగరి మల్లయ్య స్వతంత్ర, కొత్రోజు శ్రీనివాస్ నేషనల్ మహాసభ, క్యామ మల్లేశం బి ఆర్ ఎస్, మహమూద్ జహంగీర్ సిపిఎం, మల్లెపోయిన పరమేష్ స్వతంత్ర, మెడవత్ చందు స్వతంత్ర, మొరగాడి కృష్ణ స్వతంత్ర, మసునూరి గణేష్ పిరమిడ్ పార్టీ, బత్తి నరేష్ స్వతంత్ర, వేముల నరేందర్ జై స్వరాజ్ పార్టీ, నర్రి స్వామి కురుమ స్వతంత్ర, నూనె వెంకటస్వామి బహుజన లెఫ్ట్ పార్టీ, పెంట నరేష్ బహుజన ముక్తి పార్టీ, పూస శ్రీనివాస్ తెలంగాణ రాష్ట్ర పునర్నిర్మాణ సమితి, పులిగిల్ల బిక్షపతి నేషనల్ నవ క్రాంతి పార్టీ, రచ్చ సుబ్బారెడ్డి సోషలిస్ట్ పార్టీ ఇండియా, తాళ్లపల్లి రమేష్ అలియాన్స్ ఆఫ్ డెమోక్రటిక్, సదానంద రెడ్డి పీపుల్స్ ప్రొటెక్షన్ పార్టీ, తరిగొప్పుల మహేందర్ సోషల్ జస్టిస్ పార్టీ ఇండియా, ఉదారి మల్లేశం స్వతంత్ర, వరికుప్పల కృష్ణ, స్వతంత్ర లంగిడి వెంకటేశ్వర్లు, ప్రజావాణి పార్టీ అభ్యర్థులు బరిలో ఉన్నారు. 12 మంది అభ్యర్థులు సోమవారం తమ నామినేషన్ ఉపసంహరించుకున్నారు.

ప్రజల పక్షాన పోరాడే జహంగీర్‌ను గెలిపించాలి

నవతెలంగాణ-చౌటుప్పల్



ప్రజల పక్షాన పోరాడే భువనగిరి పార్లమెంట్ సీపీఐ(ఎం) అభ్యర్థి ఎండి.జహంగీర్‌ను గెలిపించాలని ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు ఎమ్‌డి.పాషా, నందిపాటి మనోహర్ తెలిపారు. సోమవారం చౌటుప్పల్ మున్సిపల పరిధిలోని లక్కారంలోని 8వ వార్డులో జహంగీర్‌ను గెలిపించాలని కోరుతూ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 35 సంవత్సరాలుగా జహంగీర్ విద్యార్థి, యువజన, కార్మిక, కర్షక, ప్రజా సమస్యల పరిష్కారం కోసం సమరశీల పోరాటాలు నిర్వహించారన్నారు. నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి వారి సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కారం కోసం కృషిచేస్తున్నారని తెలిపారు. జహంగీర్ సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుకు ఓట్లు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మున్సిపల్ కార్యదర్శివర్గ సభ్యులు ధర్మయ్య, బత్తుల దాసు, కరుణాకర్, ఘోరేబాయి పాల్గొన్నారు.

వివాహ వేడుకలో ప్రభుత్వ విప్



నవతెలంగాణ-బొమ్మలరామారం

సింగిల్ విండో మాజీ చైర్మెన్ మోకు మధు సుధన్ రెడ్డీ కుమారుడు మోకు వినయ్ కుమార్ రెడ్డి, విజయల విందు ఆదివారం ఎంకె 21 ప్యాలెస్‌లో జరిగింది. ప్రభుత్వ విప్ ఆలేరు నియోజకవర్గ ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య విందులో పాల్గొని నూతన వదువరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

అవకాశవాద పార్టీలను ఓడించండి

- వ్యకాస మహిళా రాష్ట్ర కన్వీనర్ బొప్పని పద్మ

నవతెలంగాణ-తుర్కపల్లి



అవకాశవాద పార్టీలను ఓడించి, ప్రజా సమస్యలపై ముందుండి పోరాడుతున్న సీపీఐ(ఎం) అభ్యర్థి యండి. జహంగీర్‌ని గెలిపించాలని వ్యకాస మహిళా రాష్ట్ర కన్వీనర్ బొప్పని పద్మ పిలుపునిచ్చారు. సోమవారం తుర్కపల్లి మండల పరిధిలోని మాదాపురం గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించి మాట్లాడారు. బీజేపీ ప్రభుత్వం భారత రాజ్యాంగాన్ని మొదలుకొని అన్ని రంగాలను సమూలంగా మార్చి తన మతోన్మాద మనువాద ఎజెండాను అమలు చేయడానికి చాలా పెద్ద ఎత్తున కుట్రలు చేస్తున్నారని విమర్శించారు. విద్య వైద్యం ఉపాధి సంక్షేమం లాంటి విషయాలలో బిజెపి 10 సంవత్సరాల పాలనలో ఏనాడు పట్టించుకోలేదని విమర్శించారు. బిజెపి మరో మారు గెలిస్తే ఈ దేశంలో కార్మికులు కర్షకులు వ్యవసాయ కూలీలు బతికే పరిస్థితి ఉండదని, రాజ్యాంగం, పౌర హక్కులు, ప్రజాస్వామ్యం హరించబడతాయని అన్నారు ఇప్పటికైనా ప్రజలందరూ ఆలోచన చేసి బిజెపిని చిత్తుచిత్తుగా ఓడించి సిపిఎం ను ఈ పార్లమెంటులో గెలిపించి ఈ ప్రాంత అభివృద్ధికి చేయూతనియాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి పోతరాజు జహంగీర్ సిపిఎం సీనియర్ నాయకులు కొక్కొండ లింగయ్య మండల కమిటీ సభ్యులు దేవరకొండ రాజు కడియాల నాగులు తూటి వెంకటేశం పాల్గొన్నారు.

తాగునీటి ఎద్దడి నివారణకు చర్యలు

- కలెక్టర్ ఎస్. వెంకట్రావ్



నవతెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్

జిల్లాలో తాగునీటి ఎద్దడిపై సమ్మర్ యాక్షన్ ప్రకారం పటిష్టచర్యలు చేపట్టాలని అధికారులను కలెక్టర్ ఎస్.వెంకట్రావ్ ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్‌హాల్‌లో తాగునీటి ఎద్దడికి చేపట్టాల్సిన నివారణా చర్యలపై నిర్వహించిన సమావేశంలో ఆయన ఎస్పీ రాహుల్‌హెగ్డే, అదనపు కలెక్టర్ బీఎస్.లతతో కలిసి మాట్లాడారు. మే మాసంలో అధిక ఎండ తీవ్రత దృష్ట్యా జిల్లాలో ఎక్కడ కూడా తాగునీటి ఎద్దడి కలగకుండా మున్సిపల్, మండల అధికారులు పటిష్టచర్యలు తీసుకోవాలని సూచించారు.అదేవిధంగా తహసీల్దార్లు, ఎంపీడీఓ, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ ,పంచాయతీ సెక్రెటరీలు చేపట్టే వివిధ పనులకు నిధుల మంజూరుకు అధికారుల సంతకాలు ఉండాలని సూచించారు.హుజూర్‌నగర్, మేళ్లచెర్వు,మఠంపల్లి మండలాల ప్రత్యేక అధికారులు తాగునీటిపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు.సూర్యాపేట పట్టణంలోని3,4,5 వార్డులలో తాగునీటి సమస్య కొంత ఉన్నందున మున్సిపల్ ట్యాంకర్స్ ద్వారా సరఫరా చేయాలని సూచించారు.తాగునీటి పై ప్రజల అభిప్రాయాలను తీసుకోవాలని సూచించారు. మండల స్పెషల్ అధికారులు ధాన్యం కొనుగోలుకేంద్రాలలో ధాన్యం లోడింగ్, అన్‌లోడింగ్‌లను పరిశీలించాలని. సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్పీ నాగేశ్వర్‌రావు, డీఆర్‌డీఓ మధుసూదన్‌రాజు, ఆర్డీఓ వేణుమాధవ్, డీఎఫ్ఓ సతీష్‌కుమార్, సీపీఓ కిషన్,డీఎఫ్ఓ రూపేందర్‌సింగ్, డీఈఓ అశోక్, ప్రత్యేక అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, ఏఓ సుదర్శన్‌రెడ్డి, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు శ్రీనివాసరాజు,ఈడీఎం గఫార్ తదితరులు పాల్గొన్నారు.

గుడిబండ యూనియన్ బ్యాంకు ఏటీఎంలో చోరీ

- కాలిబూడిదైన రూ.8.12 లక్షల నగదు
- గ్యాస్ కట్టర్ ఉపయోగించి ఏటీఎం చోరీ

నవతెలంగాణ-కోదాడరూరల్



మండలపరిధిలోని గుడిబండ గ్రామంలో ఏటీఎం చోరీ కలకలం శనివారం రాత్రి చోటుచేసుకుంది. రూరల్ పోలీసులు, బ్యాంకు సిబ్బంది తెలిపిన వివరాల ప్రకారం.. ఆదివారం సెలవు కావడంతో ఏటీఎంలో రూ.10 లక్షలు నగదు పెట్టి అధికారులు వెళ్లిపోయారు.కాగా వినియోగదారులు వివిధ అవసరాల నిమిత్తం రూ. 1,82,000 నగదును డ్రా చేశారు.ఈ క్రమంలోనే శనివారం రాత్రి ఓ ఘరానా దొంగ ఏటీఎంలోకి చొరబడ్డాడు. గ్యాస్ కట్టర్‌తో కట్ చేసి డబ్బులు బయటికి తీసే క్రమంలో, షార్ట్ సర్క్యూట్ కారణంగా రూ.8.12 ఖాళీ బూడిదయ్యాయి. కట్టర్ వినియోగించే క్రమంలోనే ఈ షార్ట్ సర్క్యూట్ ఏర్పడిందని పోలీసులు భావిస్తున్నారు. దొంగ ఏటీఎంలోకి ముందుగా ప్రవేశించిన సమయంలో అక్కడ ఉన్నటువంటి సీసీ కెమెరాలపై గ్యాస్ కట్టర్‌తో స్ప్రే చేయడంతో విజువల్స్ కనపడకుండా పోయాయి.ఏటీఎం ఓపెన్‌చేసే క్రమంలో డేంజర్ సైరన్ సైతం కట్టర్‌తో కట్ చేయడంతో డేంజర్ సౌండ్ కూడా బయటికి రాకుండా దొంగ జాగ్రత్త పడ్డాడు.బ్యాంక్ అధికారుల ఫిర్యాదుమేరకు రూరల్ ఎస్సై అనిల్‌రెడ్డి కేసు దర్యాప్తు చేస్తున్నారు.



మతోన్మాద శక్తులను ఓడించాలి

- సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు జే. వెంకటేష్

నవతెలంగాణ-బీబీనగర్

మతోన్మాద విచ్ఛినకర శక్తులను ఓడించి, నిత్యం ప్రజల మధ్య ఉంటూ ప్రజా సమస్యలపై పోరాటం చేస్తున్న సీపీఐ(ఎం) అభ్యర్థి ఎండి జహంగీర్‌ను గెలిపించాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు జే.వెంకటేష్ పిలుపునిచ్చారు. సోమవారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో మండల కమిటీ సభ్యులు అధ్యక్షతన నిర్వహించిన సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. బీజేపీ ప్రభుత్వం నూతన లేబర్ చట్టాలను తీసుకువచ్చి కార్మికుల జీవితాలపై దాడి చేస్తుంది అన్నారు. మతం పేరుతో మనుషుల మధ్య వైశాల్యాలు రెచ్చగొడుతూ ప్రభుత్వ వ్యతిరేక విధానాలపై పోరాడకుండా అనైక్యతను పెంచి పోషిస్తుందని అన్నారు. కావున దేశంలో మళ్ళీ బిజెపి ప్రభుత్వం అధికారం చేపడితే భారత రాజ్యాంగాన్ని సమూలంగా మార్చి ప్రజాస్వామ్య హక్కులను కాబట్టి ఎన్నికల్లో మోడీ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు పాలడుగు భాస్కర్, కొండమడుగు నరసింహ, శోభన్, నాయక్, మండల కార్యదర్శి గాడి శ్రీనివాస్, కార్యదర్శి పాల్గొన్నారు.



రానున్న ఎన్నికల్లో బీజేపీ ప్రభుత్వాన్ని ఓడించండి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యురాలు కందాల ప్రమీల

నవతెలంగాణ- నకిరేకల్

రానున్న పార్లమెంటు ఎన్నికల్లో బిజెపి ప్రభుత్వాన్ని ఓడించి భువనగిరి పార్లమెంటు నియోజకవర్గ సీపీఐ(ఎం) అభ్యర్థి ఎండి జహంగీర్ ను గెలిపించాలని ఆ పార్టీజిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు కందాల ప్రమీల కోరారు. సోమవారం మండలంలోని తాటికల్ గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం మళ్ళీ అధికారంలోకి వస్తే బిఆర్ అంబేద్కర్ రాసిన భారత రాజ్యాంగాన్ని మార్పు చేసి మనువాద సిద్ధాంతం అమలు చేయాలని కుట్ర చేస్తున్నారని పేర్కొన్నారు. ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ రిజర్వేషన్ల రద్దుకు కుట్ర జరుగుతుందని అన్నారు. నిత్యం ప్రజల కోసం పనిచేసే ప్రజానాయకుడు ప్రజలలో ఉండే వ్యక్తి జహంగీర్ సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి రాచకొండ వెంకట్ గౌడ్, మాజీ ఎంపీపీ మర్రి వెంకటయ్య, సీనియర్ నాయకులు బండమీది ఎల్లయ్య, లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

అన్ని గ్రామాల్లోనూ మేడే నిర్వహించాలి

నవతెలంగాణ-పెన్‌పహాడ్

ప్రపంచ కార్మిక దినోత్సవం మేడేను అన్ని గ్రామాలలో నిర్వహించాలని సీపీఐ(ఎం) మండల కమిటీ సభ్యులు మడ్డి అంజిబాబు కోరారు. మండలకేంద్రంలో సోమవారం ఆయన మాట్లాడుతూ 1886లో అమెరికాలోని చికాగో నగరంలో 18-20 గంటల పని విధానానికి లక్షసాధనకు శ్రామిక వర్గ ఐక్యత కీలకం మేడే రగిలించిన పోరాట స్ఫూర్తిని అందిపుచ్చుకుని అమరులు ఆశల అడుగుజాడలో కార్మిక వర్గం కదం తొక్కాలన్నారు. 8 గంటల పని విధానం కావాలని కార్మికులు సమ్మె చేస్తే యాజమాన్యం, పోలీసులు జరిపినదాడిలో తమ రక్తాన్ని చిందించిపోరాడి కార్మికులు తమ హక్కులను సాధించుకున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ సీనియర్ నాయకులు గుర్రం గోపాల్‌రెడ్డి, మండల కమిటీ సభ్యులు వెంకటేశ్వర్లు, గోపిరెడ్డి, కొండమీది రాములు పాల్గొన్నారు.

పోలింగ్ అయ్యేవరకు 3 విడతల్లో తనిఖీ

- పోటీలో ఉన్న అభ్యర్థులు సూచించిన తేదీలలో హాజరుకావాలి
- గైర్హాజరైతే వివరాలను కేంద్ర ఎన్నికల సంఘానికి నివేదన

కలెక్టర్ హరిచందన దాసరి

నవతెలంగాణ- నల్గొండ కలెక్టరేట్



లోక సభ ఎన్నికల పోటీలో ఉన్న అభ్యర్థులకు సంబంధించిన రోజువారి ఎన్నికల ఖర్చుల వివరాలను కేంద్ర ఎన్నికల సంఘం ద్వారా జిల్లాకు నియమించబడిన ఎన్నికల వ్యయ పరిశీలకులు, ఐఆర్ఎస్ అధికారి కళ్యాణ్ కుమార్ దాస్ పోలింగ్ అయ్యేవరకు 3 విడతలలో తనిఖీ చేయనున్నట్లు నల్గొండ పార్లమెంటు నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి దాసరి హరిచందన సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. మే 3 వ తేదీన ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో మొదటి విడత అభ్యర్థుల రోజువారీ ఖర్చుల వివరాలను తనిఖీ చేయడం జరుగుతుందని, రెండవ విడత మే 7 వ తేదీన మూడో విడత, మే 11వ తేదీన ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు తనిఖీ చేయనున్నట్లు ఆయన వెల్లడించారు. అందువల్ల లోక సభ ఎన్నికలలో పోటీలో ఉన్న అభ్యర్థులందరూ వారి ఎన్నికల ఖర్చులకు సంబంధించిన రోజువారి వివరాల రిజిస్టర్లతో పైన తెలిపిన తేదీలలో హాజరుకావాలని ఆమె కోరారు. ఒకవేళ ఎవరైనా అభ్యర్థులు ఖర్చుల వివరాల తనిఖీకి గైర్హాజరైతే అట్టి వివరాలను కేంద్ర ఎన్నికల సంఘానికి నివేదించడం జరుగుతుందని ఆమె వెల్లడించారు.

నిబంధనల మేరకే అంగన్వాడీ కేంద్రాల నిర్వహణ

- ఐసిడిఎస్ పిడి బి. సక్కుబాయి

నవతెలంగాణ-పెద్దవూర

ప్రభుత్వా నిబంధనల మేరకే అంగన్వాడి కేంద్రాలను నిర్వహిస్తున్నామని ఐసిడిఎస్ పిడి బి. సక్కుబాయి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆదివారం నవతెలంగాణలో ప్రచురితమైన 'వేసవి సెలవులు అంగన్వాడీ పిల్లలకు వర్తించవా' కథనంపై ఆమె స్పందించారు. కేంద్ర ప్రభుత్వం నిబంధనల ప్రకారం సంవత్సరానికి 300 రోజులు అంగన్వాడి కేంద్రాలు పనిచేయాల్సి ఉందని పేర్కొన్నారు. ఏడు నెలల నుండి ఆరు సంవత్సరాల లోపు చిన్నారులు, తల్లులకు సంవత్సరానికి 300 రోజులు ఒక పూట సంపూర్ణ భోజనం ఇవ్వాలని ఆదేశాలు ఉన్నట్లు తెలిపారు. ఐసిడిఎస్ డైరెక్టర్ ఆదేశాల ప్రకారం మార్చి 16 నుండి మే 31 వరకు ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 12:30 గంటల వరకు ఒక పూట అంగన్వాడి కేంద్రాలను నడిపించాలని ఆదేశాలు అందినట్లు తెలిపారు. మే నెలలో 1 నుండి 15 రోజులు టీచర్లకు, 16 నుండి 31 వరకు ఆయాలకు సెలవులు ఇవ్వాలని అందులో పేర్కొన్నట్లు తెలిపారు.

అధికారుల పేర్లు చెప్పి అసాంఘిక కార్యకలాపాలు పాల్పడితే కఠిన చర్యలు

- ఎస్పీ చందనా దీప్తి

నవతెలంగాణ-నల్లగొండటౌన్



జిల్లా అధికారుల పేర్లు చెప్పి అక్రమ వసూళ్లకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవనిఎస్పీ చందనా దీప్తి సోమవారం ఒక ప్రకటనలో హెచ్చరించారు. జిల్లాలో కొంతమంది వ్యక్తులు ఎస్పీ, ఇతర ఉన్నత అధికారులు పేర్లు చెప్పుతూ అధిక వడ్డీ ఆశ చూపి పెద్ద మొత్తంలో ప్రజల నుండి డబ్బులు సేకరించి మోసాలకు పాల్పడుతున్నారని తమ దృష్టికి వచ్చిందని పేర్కొన్నారు. అలాగే ఫేస్ బుక్, ఇన్‌స్టాగ్రామ్ లాంటి వాటిలో ఫేక్ ఐడిల క్రియేట్ చేసి ఉన్నత అధికారుల పేర్లు చెప్పుతూ డ్యూటి ట్రాన్స్‌ఫర్ మీద వేరే వద్దకు వెళ్తున్నాం, ఇంట్లో ఫర్నిచర్ సామన్లు తక్కువ దరకు ఇస్తాము అంటూ మోసాలకు పాల్పడుతుని పేర్కొన్నారు అలాంటి వాటికి స్పందిచకూడదని అన్నారు. ఇంకా జిల్లాలో కొన్ని స్వచ్ఛంద సంస్థలుకు చెందిన వారు, కుల సంఘాలు,ఇతర ఆర్గనైజేషన్ పేర్లు చెప్పుతూ తమ స్వలాబాలకు, వ్యక్తి గత అవసరాలకు వివిధ సమస్యలతో ఇబ్బందులు పడుతున్న వారిని ఆసరాగా చేసుకొని వారి నుంచి అక్రమంగా డబ్బులు వసూలు చేస్తున్నట్లు తెలిసిందని పేర్కొన్నారు. ఇలాంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.. జిల్లా ప్రజలకు ఎలాంటి సమస్యలు ఉన్న మధ్య వర్తులను నమ్మి మోసపోవద్దని, ఏదైనా సమస్య ఉంటే నేరుగా సంబంధిత అధికారుల వద్దకు రావలసిందిగా విజ్ఞప్తి చేశారు. ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తూ అక్రమ వసూళ్లకు పాల్పడే వారు ఎంతటి వారైనా చట్ట ప్రకారం కఠిన చర్యలు తప్పవని ఇకనుంచి అలాంటి చర్యలకు పాల్పడి ఇబ్బందులకు గురి కావద్దని పేర్కొన్నారు.

సాగునీటి రంగానికి విద్యాసాగర్‌రావు చేసిన సేవలు మరువలేనివి

నవతెలంగాణ-తుంగతుర్తి

వలస పాలకుల స్వార్థ పాలనలో,సాగునీటి రంగంలో జరిగిన అన్యాయాలు,ప్రాజెక్టుల్లో మోసంపై గణాంకాలతో తెలంగాణజాతిని జాగృతం చేసిన గొప్ప వ్యక్తి విద్యాసాగర్‌రావు అని మాజీ ఎంపీపీ, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు తాటికొండ సీతయ్య అన్నారు.సోమవారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించి మాట్లాడారు.ఈ మేరకు తెలంగాణకు నీటి విషయంలో జరిగిన అన్యాయంపై విద్యాసాగర్‌రావు చేసిన పోరాటం, అధ్యయనం అనన్య సామాన్యమన్నారు.సాగునీటి రంగంలో నిపుణులైన విద్యాసాగర్‌రావు ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణకు నీటి కేటాయింపుల విషయంపై జరిగిన అన్యాయంపై ఎలుగెత్తి చాటారన్నారు.నీటిపారుదల శాఖలో వివిధ పదవులలో,హోదాలలో పనిచేసిన ఆయన బీఆర్ఎస్ ఆవిర్భావం నుంచి కేసీఆర్‌కు ప్రాజెక్టులు నీటి కేటాయింపులపై ఎప్పటికప్పుడు సమాచారం, సలహాలు ఇస్తూ సందేహాలను నివృత్తి చేసేవారని తెలిపారు.తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం అనంతరం తన పరిజ్ఞానంతో కొత్త ప్రాజెక్టులరూపకల్పనలో ఆయన భాగస్వామ్యం విడదీయలేనిదన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు గుండగాని రాములుగౌడ్,గోపగాని వెంకన్నరవికుమార్,వెంకటేష్ పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం

నవతెలంగాణ-నకిరేకల్

మండలంలోని గొల్లగూడెం గ్రామానికి చెందిన నిరుపేద చిరబోయిన కిష్టయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. సోమవారం దశదినకర్మ సందర్భంగా బి జి ఆర్ ఫౌండేషన్ చైర్మన్ బచుపల్లి గంగాధర్ రావు ఫౌండేషన్ సభ్యుల ద్వారా బాధిత కుటుంబానికి రూ .10,000 ఆర్థిక సహాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ ప్రతినిధులు చిర్ర బోయిన శ్రీను, సురేష్, ఉపేందర్, పాలరాజు, రవి, బిక్షం, శ్రీను, యాదయ్య, సునీల్, వేణు, అర్జున్, నరేష్, వెంకన్న, మల్లేష్ పాల్గొన్నారు.

వివాహ వేడుకల్లో ఎంపీపీ

నవతెలంగాణ-కొండమల్లేపల్లి

సోమవారం కొండమల్లేపల్లి పట్టణంలోని కెఎంఆర్ ఫంక్షన్‌హాల్‌లో పాశం మల్లారెడ్డి సుకన్యల కుమారుడు శ్రీకాంత్ రెడ్డి, లక్ష్మీ భవానిల వివాహ వేడుకల్లో కొండమల్లేపల్లి ఎంపీపీ దూదిపాల రేఖ శ్రీధర్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై నూతన వధూవరులను అక్షంతలు వేసి ఆశీర్వదించారు. వీరి వెంట కొండమల్లేపల్లి మాజీ ఉపసర్పంచ్ గంధం సురేష్, కిరణ్, మోత్య నాయక్, రమేష్ నాయక్, అంజి పాల్గొన్నారు.

రఘువీర్ రెడ్డికి మాలల మద్దతు

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

లోక్‌సభ ఎన్నికల్లో నల్లగొండ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి కుందూరు రఘువీరారెడ్డికే తమ సంపూర్ణ మద్దతు ఇస్తున్నట్లు మాల ప్రజాసంఘాల జేఏసీ చైర్మెన్ చెన్నయ్య తెలిపారు. సోమవారం నల్గొండ జిల్లా కేంద్రం లోని బస్టాండ్ సమీపంలో గల సవేర హోటల్ లో జిల్లా అధ్యక్షులు లకుమాల మదు బాబు అధ్యక్షతన మాల మహానాడు జిల్లా ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి అధికారంలోకి వస్తే ఎస్సీ, ఎస్టీ, బీసీ,ల రిజర్వేషన్లను తొలగిస్తారని, రాజ్యాంగాన్ని మార్చివేస్తామని ఆపార్టీ పెద్దలే చెబుతున్నారని ఆరోపించారు. రిజర్వేషన్లతో పాటు రాజ్యాంగాన్ని పరిరక్షించు కోవాలంటే కేంద్రంలో బీజేపీని గద్దెధించి కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని పిలుపునిచ్చారు. నల్గొండ పార్లమెంటు నియోజకవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థి కుందూరు రఘువీర్ రెడ్డి ని అత్యంత భారీ మెజారిటీతో గెలిపించాలని దళిత, బహుజనులకు విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో మాల ప్రజా సంఘాల జేఏసీ వర్కింగ్ చైర్మెన్లు బూర్గుల వెంకటేశ్వర్లు, గోపోజి రమేష్, మన్నె శ్రీదర్ రావు, మళ్ళికంటి శ్రీనివాస్, వినయ్ కుమార్, రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

ఏబీవీపీ దాడి హేయమైన చర్య

నవతెలంగాణ - చండూరు

కవులు, రచయితలపై ఆర్ఎస్ఎస్, ఏబీవీపీ దాడి హేయమైన చర్య అని కేవీపీఎస్ జిల్లా సహాయ కార్యదర్శి బొట్టు శివకుమార్ పేర్కొన్నారు.. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ సెక్యులర్ రైటర్స్ ఫోరం సముహ రాష్ట్ర సదస్సు కాకతీయ విశ్వవిద్యాలయంలో నిర్వహిస్తున్న సమయం లో హాల్ లోపలికి ఏబీవీపీకి చెందిన వారు వెళ్ళి బ్యానర్ చింపి, సభను అడ్డుకోని డా.పసునూరి రవీందర్, ప్రొఫసర్ కాత్యాయని, నరేష్ కుమార్ షఫీ, మెర్సి మార్గరెట్, భూపతి వెంకటేశ్వర్లు తదితరులు పై జరిగిన దాడిని ఆయన తీవ్రంగా ఖండించారు.ఆయన వెంట ఖమ్మం రాములు, దుబ్బాక శంకరయ్య తదితరులు ఉన్నారు.